# సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి..



2లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా


వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 16, మార్చి 2025 | 16 పేజీలు





# వేసవి దృష్ట్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**-జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ**

**అధికారి మురళీధర్**

*మహబూబాబాద్ బ్యూరో,మార్చి15,ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రంలో, జిల్లాలో ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళిధర్ తెలిపారు. శనివారం వారు ఎండతీవ్రతను తట్టుకునేలా పలు సూచనలు చేశారు.

**లక్షణాలు:** వేసవిలో వడదెబ్బకు గురైనప్పుడు ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరుగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండిపోవడం, శరీరంలో నీటిశాతం కోల్పోవడం, మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షిక, పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్లడం తదితర లక్షణాలు కన్పిస్తాయన్నారు.

**ప్రథమచికిత్స:** వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ ప్రదేశానికి చేర్చి శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలన్నారు. ఎండ దెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరం, గ్రూకోజు, పప్పుకట్టు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించాలి. సత్వర చర్యల కొరకు 108అత్యవసర సేవలను వినియోగించుకోని సమీపంలోని ఆరోగ్య కేంద్రం/ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు.



**జాగ్రత్తలు:** వడదెబ్బ తగలకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగడం/ఆడటం చేయరాదు. తప్పనిసరి పరిస్థితులలో ఎండలోకి వెళితే గొడుగు, టోపి, తెల్లని రుమాలు తప్పక ధరించాలి. తెల్లని నూలు వస్త్రాలు ధరించాలి. నీరు, ఇతర ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలి. మత్తు పానియాలు తీసుకోరాదు. ముఖ్యంగా ఇంటి వద్ద ఉండే పిల్లలు, 60సంవత్సరాల పైబడిన వారు అనారోగ్యంతో బాధపడేవారు తరచుగా మంచినీరును, ఓఆర్ఎస్‌ను త్రాగాలన్నారు. నోరు ఎండుకపోవడం, దాహం వేయడం లాంటి లక్షణాలు ఉంటే దగ్గరలోని ఆశా కార్యకర్తను సంప్రదించాలని తెలిపారు. అలాగే బయట పనికి వెళ్లేవారు ఉదయం 12గంటలలోపు, సాయంత్రం 4గంటల తదుపరి పనిచేసుకోవాలని, మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవాలన్నారు.

**సూచనలు:**ప్రతి ఆరోగ్యకేంద్రం, ఉపకేంద్రం, ఆశా కార్యకర్త వద్ద అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో గ్రామపంచాయతీలలో ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని వినియోగించుకోవాలన్నారు. పైన తెలిపిన జాగ్రత్తలను పాటిస్తూ వడదెబ్బకు గురికాకుండా చూసుకోవాలన్నారు. అంతేగాకుండా వేసవిలో వచ్చే వ్యాదులపై పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

**- శివునిపల్లి వద్ద బహిరంగ సభ**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
ఈ నేడు (ఆదివారం) రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామ జిల్లా స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ పర్యటనకు ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు.ఈ సందర్భంగా పర్యటనకు సంబంధించి వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, హైదరాబాదు నుంచి టీఎస్ఎస్పీడీసీఎల్, సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ, వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా, సీఎంఓ భద్రతా బృందాలు, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ మేరకు జిల్లాలోని ఘనపూర్ నియోజకవర్గంలోని శివునిపల్లివద్ద ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా డీఆర్డీఏ ఆధ్వర్యంలో పెంబర్తి హస్తకళలు, సిలికాన్ కాటన్ టెక్టైల్స్, ఫుడ్ ప్రొడక్ట్స్ స్టాళ్లు, మహిళా, శిశుసంక్షేమ శాఖ, విజయ డెయిరీ, ఉద్యానవన శాఖ స్టాళ్లతో కలిపి మొత్తం ఆరు స్టాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక మహిళా సమాఖ్యలకు బస్సుల పంపిణీ కార్యక్రమం ఉన్నట్లు వెల్లడించారు.



**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..:**
ఈనెల 16న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లను స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, డిసిపి రాజమహేంద్రనాయక్ లతో కలిసి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. 800కోట్ల రూపాయలతో ఘనపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని, అభివృద్ధి పనుల్లో భాగంగా ముందుగా ఆర్టీసీ గ్రౌండ్స్‌లో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నిర్మాణం పనులు,యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల, బంజారా భవన్, సమీకృత రెవెన్యూ డివిజన్ కార్యాలయ సముదాయం, విద్యుత్ సబ్‌స్టేషన్ లు, ఏడు మండలాల వారీగా ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మంజూరైన రోడ్లకు, చిల్పూర్, వేలేరు మండలాల్లో ఎంపీడీఓ కార్యాలయలకు స్థలపరిశీలన చేసి పెట్టుకోవాలన్నారు. అదేవిధంగా ఆర్ఎస్ ఘన్పూర్ స్టేషన్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ వరకు కాలువ నిర్మాణ పనులకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు.ప్రణాళికాబద్ధంగా తగిన అన్ని అభివృద్ధి పనులకు చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు హక్కులతో పాటు బాధ్యతలు ఉంటాయి

**జిల్లా పౌరసరఫరాల**

**అధికారి శ్రీనాథ్**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*
వినియోగదారులకు హక్కులతో పాటు భాధ్యతలు కూడా ఉంటాయని జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఆర్డిఓ నరేష్ తెలిపారు.శనివారం ఐడిఓసి కార్యాలయంలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాణ్యమైన ఉత్పత్తులు, సరైన ధర, భద్రతా ప్రమాణాలు కలిగిన వస్తువులు పొందడం వినియోగదారుల హక్కు అని,



వస్తువుల పట్ల అవగాహన కలిగి విక్రయాల్లో మోసాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతని వివరించారు. వినియోగదారుల హక్కులను పరిరక్షించేందుకు అనేక చట్టాలున్నప్పటికీ, ప్రజలు తమ హక్కులపై అప్రమత్తంగా ఉండాలని వారు వివరించారు. అనంతరం వినియోగదారుల హక్కులు, నాణ్యమైన వస్తువులు, వస్తు తూకములో అక్రమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే "స్థిరమైన జీవనశైలికి ఒక సరైన పరివర్తన" అంశము మీద క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరునాయక్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ రవి రాథోడ్, లీగల్ మెట్రాలజీ టెక్నికల్ అసిస్టెంట్ డి రాజగోపాల్, డీఈఓ కార్యాలయ ప్లానింగ్ కోఆర్డినేటర్‌మల్లయ్య, డీలర్స్ అసోసియేషన్ నుండి రాధాకృష్ణ, భద్రయ్య తదితరులు

## ముఖ్యమంతి పర్యటన వేళ ట్రాఫిక్ సూచనలు

*హన్మకొండ బ్యూరో మార్చి15. ప్రభాత వార్త.*
ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పర్యటన ఘనపూర్ నియోజకవర్గంలోని శివునిపల్లి వద్ద తేదీ 16 3 2025 రోజు ఉన్నందున వాహనదారులకు కొన్ని సూచనలు ఇవ్వడం జరుగుతున్నది

1. లింగాల గణపురం మండలంలోని మొత్తం గ్రామాలు నెల్లుట్ల కుందారం కోలుకొండ ఈరంటి గూడూరు ఇప్పగూడెం నుండి వచ్చే వాహానాలు లక్ష్మీ ౣ వెంచర్ లో పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది.
2. రఘునాథ్ పల్లి మండలం లోని కోమల్ల గోవర్ధనగిరి కుర్చపల్లి గ్రామాల నుండి వచ్చే వాహనాలు వయా రాఘవపూర్ కుర్చపల్లి ఇప్పగూడెం నుండి లక్ష్మీ ౣ వెంచర్ లోకి పార్కింగ్ చేసుకోవాలి
3. రఘునాథపల్లి లోని మిగతా గ్రామాల నుండి వచ్చే వాహనాలు వయ రఘునాథపల్లి కంచనపల్లి ఈరెంటీ గూడూరు ఇప్పగూడెం నుండి లక్ష్మీ ౣ వెంచర్ లోకి పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది
4. స్టేషన్ఘన్పూర్ మండలంలోని ఇప్పగూడెం కోమటిగూడెం రంగరాయ గూడెం సముద్రాల గ్రామాల నుండి వచ్చే వాహనాలు వయా ఇప్పగూడెం నుండి లక్ష్మీ ౣ వెంచర్ లో పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది
5. స్టేషన్ఘన్పూర్ మండలంలోని చాగల్ కొత్తపల్లి తాటికొండ మీదికొండ రాఘవపూర్ గ్రామాల నుండి వచ్చే వాహనాలు వయా రాఘవపూర్ కూర్చేపల్లి ఇప్పగూడెం నుండి లక్ష్మీ ౣ వెంచర్ల పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది
6. స్టేషన్ఘన్పూర్ మండలంలోని తానేదార్పల్లి నుండి వచ్చే వాహనాలు లక్ష్మీ ౣ వెంచర్ల పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది
7. స్టేషన్ఘన్పూర్ మండలంలోని మిగతా గ్రామాల నుండి వచ్చే వాహనాలు వయా స్టేషన్ ఘన్పూర్ నుండి లక్ష్మీ ౣ రైస్ మిల్ వెనుక భాగంలో పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది
8. జాఫర్ గడ్ మండలంలోని జాఫర్గడ్ ఉప్పుగల్ తిమ్మంపేట తెలుగు తమ్మడపల్లి సాగరం రేగడి తాండ రఘునాథపల్లి ఓబులాపూర్ కోణాయిచలమా దురియతాండ తిమ్మాపూర్ గ్రామాల నుండి వచ్చే వాహానాలు లక్ష్మీ ౣ రైస్ వెనుక భాగంలో పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది 9. జాఫర్గడ్ మండలంలోని షాపల్లి హిమ్మత్ నగర్ గ్రామాల నుండి వచ్చే వాహనాలు వయా గూడూరు ఇప్పగూడెం నుండి లక్ష్మీ ౣ వెంచర్ల పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది
10. జాఫర్గడ్ మండలంలోని తీగారం సూరారం మాగ్దూంతాండ నుండి వచ్చే వాహానాలు వయా గూడూరు ఇప్పగూడెం నుండి లక్ష్మీ ౣ వెంచర్ లో పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది
11. చిల్పూర్ ,ధర్మసాగర్ మండలం ,వేలేరు మండలంలోని , అయినవోలు అన్ని హనుమకొండ వైపు నుండి వచ్చే వాహనాలు వయా స్టేషన్ఘన్పూర్ నుండి లక్ష్మీ ౣ రైస్ మిల్లు వెనుక భాగంలో పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది ఇట్టి బందోబస్తులో ముగ్గురు డిసిపిలు 2 అడిషనల్ డీసీపీ లు , 20 మంది ఏసీపీలు, 40 మంది సీఐలు, 60 మంది ఎస్ఐలు, మరియు మొత్తం 850 పోలీస్ సిబ్బందితో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఇట్టి బందోబస్తు చేయడం జరుగుతుంది

## యాదవ్‌హక్కుల పోరాటసమితి జిల్లా కోశాధికారిగా నక్కల రవి

*నర్మెట, మార్చి15 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా కేంద్రంలో యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు తాటికొండ వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం ఏర్పాటు చేసి యాదవ హక్కుల పోరాట సమితి జనగామ జిల్లా కోశాధికారిగా నర్మెట మండలకేంద్రానికి చెందిన నక్కల రవిని ఏకగ్రీవ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నక్కలరవి మాట్లాడుతూ యాదవ హక్కుల పోరాట సమితికి నావంతు కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు గాజుల నరేష్, నర్మెట్ట మండల అధ్యక్షులు చెవుల రాజు, నాయకులు గుండెబోయిన రాజు, ముక్కెర మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థికసాయం

*నర్మెట, మార్చి15 ప్రభాతవార్త :*
నర్మెట మండలంలోని మచ్చుపహాడ్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు కోటోజు బాలలక్ష్మీ మృతి చెందగా విషయాన్ని తెలుసుకున్న ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పరిధుల యాదయ్య శనివారం ఇంటికివెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. గొల్లపల్లి కుమారస్వామి, చెవుల పరుశరాములు, జడల రమేష్, మీడియా కమ్యూనికేషన్ కో-ఆర్డినేటర్ బుర్ర రాజుగౌడ్, బుర్ర నరేష్, గొల్లపల్లి అంజయ్య, తదితరులున్నారు.

కాటారం వార్త

# కోలాహలంగా కోటంచ జాతర

**కన్నుల పండుగగా డోలాత్సవం**

**లక్ష్మీ నరసింహ స్వామి కి మొక్కులు**

**చెల్లించుకున్న భక్తులు**

**ప్రత్యేక ఆకర్షణీయంగా**

**నిలిచిన ప్రభబండ్లు**

*రేగొండ, మార్చి 15 ప్రభాతవార్త :*





శ్రీ సుప్రసిద్ధ కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి జాతర రెండవ రోజు కోలాహలంగా మారింది. లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం స్వామివారికి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని జోగయ్య పల్లి గ్రామం నుండి కనుకుంట్ల వంశస్థులు నరసింగరావు ఇంటి నుంచి స్వామివారి పాదాలను, విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో డప్పు చప్పులతో, మేళ తాళాల మధ్య ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం స్వామివారిని , అమ్మవార్లను గజవాహనంపై మాడవీధుల గుండా ఊరేగించారు. మధ్యాహ్నం స్వామివారికి సతి సమేతంగా పూజార్ల మంత్రోత్సవాల నడుమ వైభవంగా డోలాయమానం నిర్వహించారు. రెండవ రోజు జాతరకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఉమ్మడి వరంగల్ నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారికి కోళ్లు మేకలు బలిచి బంధుమిత్రులతో కలిసి ఆలయ ప్రాంగణంలో విడదీచేసి విందులు వినోదాలు చేసుకున్నారు. జాతర లో లక్ష్మీ నరసింహస్వామి నామస్మరణతో మారు మోగింది. గోవిందా గోవిందా అంటూ భక్తులు స్వామివారిని తలుచుకున్నారు. కోరిన కోరికలు నెరవేరిన భక్తులు తమ తలనీలాలను అర్పించుకున్నారు. జాతరలో ఆలయ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి, ఆలయ కార్యనిర్వాహణాధికారి మహేష్ లు ఏర్పాట్లను ఎప్పటి కప్పుడు పరిశీలించారు. చిట్యాల సిఐ దగ్గు మల్లేష్ యాదవ్, రేగొండ ఎస్సై సందీప్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. జాతరలో రేగొండ పిహెచ్ సి వైద్యాధికారిని డాక్టర్ హిమా బిందు ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు చేపట్టారు.

## వినియోగదారుల హక్కులకు భంగం వాటిల్లకూడదు

**డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్**

**డిఫెన్స్ కౌన్సెల్ శ్రీమతి కంప అక్షయ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



సమాజంలోని ప్రతి వ్యక్తి వినియోగదారుడే అని, అయినప్పటికీ వినియోగదారుల హక్కుల గురించి, విధుల గురించి చాల మందికి అవగాహన లేదని డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీమతి కంప అక్షయ గారు అన్నారు. కొడవటంచ దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన న్యాయసేవాధికార సంస్థ స్టాల్ ను శనివారం ఆమె సందర్శించారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సందేశాన్ని ఇచ్చారు. నిత్య జీవితంలో అందరం చిన్నదో పెద్దదో, ఏదో ఒక వస్తువు కొంటునే ఉంటామని అన్నారు. అవగాహన రాహిత్యం వలన ఇటు వినియోగదారులకు అటు ఆర్థిక వ్యవ్యస్థకి నష్టం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్మిషన్ల కొరకైప్రచార కరపత్రాల పంపిణీ

**అనుభవజ్ఞులైన అధ్యాపకుల సేవలను**

**విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**

**డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్**

*మహాదేవపూర్, మార్చి 15, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025 26 విద్యా సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరంలో బీఏ, బీకాం కంప్యూటర్స్ అప్లికేషన్స్, బీఎస్సీ బీ జెడ్ సి, బి ఎస్ సి ఎంపీసీ, బీ ఎస్సీసి ఎంపీఎస్ఎస్ కోర్సులలో అడ్మిషన్ల కొరకు కళాశాల అధ్యాపక బృందంచే ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థిని విద్యార్థులకు ప్రచార కరపత్రాలను పంపిణీ చేయడం జరిగిందని ప్రిన్సిపల్ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్య దూరము కావద్దననే ఉద్దేశంతో ప్రభుత్వం మారుమూల ప్రాంతంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన చేయుట జరుగుతున్నది. వారి యొక్క సేవలను విద్యార్థులు వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ వేముల రమేష్ తో పాటు అధ్యాపకులు డాక్టర్ డి. శ్రీనివాస్, డాక్టర్ పోరిక రాజు, డాక్టర్ ఈ. మాధవి డాక్టర్ టి . రజిత, కే మున్నయ్య, సి. హెచ్. రాజేందర్, కే. భాగ్యలక్ష్మి పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు.



## ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే

**తహసీల్ కార్యాలయంలో ప్రజావాణి**

**కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం నుండి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాలలో ప్రజావాణి ఈ కార్యక్రమం నిర్వహణ, సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు, మెనూ అమలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సిబ్బంది సమయ పాలన, భోజన ఏర్పాట్లు నాణ్యతలు తనిఖీ తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలతోటెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసినందున యంత్రాంగం పరిపాలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. పెండింగ్ ఫైల్స్ పరిష్కరించాలని సూచించారు. వచ్చే సోమవారం నుండి ఉదయం 10.30 గంటల నుండి అన్ని మండలాల్లో ప్రజావాణి నిర్వహించి ప్రజల సమస్యలపై దరకాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి సోమవారం ఎన్ని దరకాస్తులు వచ్చాయి, ఎన్ని పరిష్కారం అయ్యాయో జిల్లా అధికారులు, తహసీల్దార్లు నివేదిక ఇవ్వాలని సూచించారు. జిల్లా కేంద్రంలో అధికారులు, మండల కేంద్రంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, హాజరు నివేదిక అందచేయాలని ఆయన స్పష్టం చేశారు. సెలవులు కొరకు ముందస్తు తన అనుమతి తీసుకోవాలని, తదుపరి ప్రజావాణికి హాజరయ్యే సిబ్బంది వివరాలు ఇవ్వాలని, ముందస్తు లేకుండా గైర్హాజరు అయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రతి వారంలో కనీసం రెండు రోజులకు తగ్గకుండా మండలాలు, గ్రామాల్లో పర్యటించి సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు, మెనూ అమలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సిబ్బంది సమయ పాలన, భోజన ఏర్పాట్లను తనిఖీ చేయాలని, తనిఖీ నివేదిక అందచేయాలని ఆదేశించారు. అధికారులు గ్రామస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యాసన సామార్ద్యాలను పెంచడమే ఏఐ లక్ష్యం

**-జిల్లా కలెక్టర్ సత్యశారద**

*చెన్నారావుపేట, మార్చి 15, ప్రభాతవార్త*



విద్యార్థుల్లో అభ్యాసన సామార్ధ్యాలను పెంచేందుకే ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్ (కృత్తిమమేదా) లక్ష్యమని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. మండలంలోని జల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం సందర్శించారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద జిల్లాలో 11 ప్రాథమిక పాఠశాలల్లో ఏఐ ద్వారా కొనసాగించే విద్యా బోధన కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఏఐ మీదనే ఆధారపడాల్సి ఉంటుందన్నారు. దీని ద్వారా విద్యార్థులకు సులభతరంగా విద్యాబోధన లభిస్తుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించి విద్యార్థులను ప్రతిభావంతులుగా చేయడమే ఈ ప్రాజెక్టు లక్ష్యమన్నారు. దీనిపై ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. దీని ద్వారా మెరుగైన ఫలితాలు సాధించి ఆదర్శంగా నిలుస్తామన్నారు.

**– పదిలో 10/10 జీపీఏ సాధించాలి....**



కాగా పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో పది జీపీఏ సాధించాలని ఇందుకు విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించి వాటిని అభినందిస్తామన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున సమయాన్ని వృదా చేయవద్దన్నారు. అలాగే ఉపాధ్యాయులు సైతం సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. అనంతరం ఆయా పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించి అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జ్ఞానేశ్వర్, ఎఎంవో సృజన్‌తేజా, మండల స్పెషల్ ఆఫీసర్ డా. బాలకృష్ణ, ఎంఈవో సరళ, రిసోర్స్ పర్సన్‌లు రాయపురెడ్డి, ఎంపివో శ్రీధర్‌రాజు, ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కానరాని పురపాలక పాల

**పన్నుల వసూళ్ల మీద శ్రద్ధ**

**సమస్యలపై లేని చిత్తశుద్ధి**

**పారిశుద్ధం అధ్వాన్నం**

**అంతర్గత రహదారులపై పట్టింపు లేదు**

**ప్రస్తుతం భవనాల పన్ను చెల్లించరా?**

*( పరకాల ప్రభాత వార్త )*

పరకాల పురపాలకంలో పరిపాలన కానరాదు. ఇంటిపన్ను వసూళ్లపైనే ప్రత్యేక శ్రద్ధ. దబాయించి వసూళ్ళకు పాల్పడడం ఇక్కడ రివాజుగా మారింది. అదే తమ వీధులు అధ్వాన్నంగా ఉన్నాయని, కనీసం నడవడానికి కూడా దారిలేదని లోతట్టు ప్రాంతాల వాసులు మొరపెట్టుకున్నా ఆ వైపు పురపాలకం దృష్టి సారించక పోవడం గమనార్హం. ఈ మేరకు పత్రికల్లో కథనాలు వచ్చినా పురపాలకుల్లో కదలిక లేదు. అధికారులకు, జవాన్ లకు, ఇన్స్ పెక్టర్ కు చెప్పినప్పటికీ ఆ దరిదాపుల్లోకి రారని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. పరకాలలోని 22 స్థానాలలో రెండు పర్యాయాలు పదేండ్ల పాటు పురపాలకంలో అధికారంలో ఉన్నప్పటికీ లోతట్టు ప్రాంతాల అభివృద్ధిపై మోనం వహించడం గమనార్హం. తద్వారా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా సమస్యలు సాక్షి భూతంగా దర్శనమిస్తాయి. కొన్ని ప్రాంతాల్లో కాల్వల నుంచి తీసిన బురద మట్టి డ్రైనేజీ నుంచి తీసి రోడ్డు మీద వేస్తారు. రోజులు గడిచిన దానిని తొలగించరు. అంతర్గత దారులపై పురపాలకంకు అస్సలు పట్టింపు లేదు. ఈ సమస్యలన్నింటిని పక్కన పెట్టి ఇంటి పన్నుల వసూళ్ళపై పడింది. ప్రభుత్వ శాఖల కార్యాలయ ఇంటి పన్ను బకాయి పడినా ఏండ్లు గడిచిన వారికి పర్వాలేదు. సామాన్య జనం సకాలంలో పన్ను చెల్లించకపోతే తమదైన రీతిలో బెదిరించి రాబట్టు కోవడం ఆనవాయితీగా అమలు చేయడం పురపాలకం అలవాటు. పురపాలకంలో ఉద్యోగులకు స్థాన చలనం లేక సంవత్సరాలుగా ఇక్కడే తిష్టవేసి ఉండడం వల్ల వారికి స్థానబలం కలిసి వస్తోందని పరకాల జనం విమర్శిస్తున్నారు.



## రాష్ట్ర బుడ్జెట్ లో విద్యరంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి :

**ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ డిమాండ్.**

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మార్చి 15 :*

ఈనెల 19 వ తేదీన ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న 2025 2026 రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ 30 శాతం నిధులు కేటాయించి, రాష్ట్రంలో గత కొన్ని ఏళ్లుగా పెండింగ్లో ఉన్నటువంటి 4000 కోట్ల పైచిలుకు ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రవేశపెట్టిన బడ్జెట్ల లో ప్రతిసారి విద్యారంగం నిరక్ష్యాన్లికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు , కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలకు అనుగుణంగా



విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య సంస్థలను , ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలు నుండి రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉందని దీనివల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఫీజు నెంబర్స్ స్కాలర్షిప్ కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఝాన్సీ రాజేందర్ రెడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త మార్చి 15*

రాయపర్తి మండలం సన్నూరు, శివారాంపురం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కుటుంబాలకు చెందిన రాజుసంధ్యల వివాహ మహోత్సవం



ఘనంగా జరిగింది. తొర్రూరు రెడ్డి గార్డెన్లో జరిగిన ఈ వేడుకకు పలువురు రాజకీయ నాయకులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు..ఈ సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి హనుమాన్ల యశస్విని రెడ్డి గారు, నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు.ప్రత్యేకంగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు..వారి వెంట నియోజకవర్గంలోని ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐత వెంకన్న గారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

*రాయపర్తి ప్రభాతవార్త మార్చి 15*

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశ్విని ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకు.ఈ రోజు రాయపర్తి మండల కేంద్రానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ..కీ,,శే,,అయిత వెంకన్న గారు నిన్న సాయంత్రం ఆనారోగ్యం తో మరణించగా ఈ రోజు వారీ పార్థివ దేహాన్ని సందర్శించి,పూల మాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డికాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు ఆకుల సురేందర్ రావు గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్మండల పార్టీ నాయకులు గారే బిక్షపతి,మల్యాల నరసింహమూర్తి, అయితే కమలాకర్, నగేష్, కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.



## స్పీకర్ అవమానించడం ప్రజాస్వామ్యానికే అవమానం

*పరకాల మార్చి 15 (ప్రభాత వార్త)*

అసెంబ్లీ స్పీకర్ ను అవమానపరచడం బీఆర్ఎస్ పార్టీకి తగదని ఇది ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు వంటిదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మార్క రఘుపతి గౌడ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజ్యాంగం, గవర్నర్, స్పీకర్ పట్ల సోయి లేని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అవగాహన రహితంగా మాట్లాడడం సరైనది కాదని మండిపడ్డారు. ఏకవచనంతో స్పీకర్ నుద్దేశించి సంబోధించడం ఆయన అహంకారానికి నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏ తప్పు లేకున్నా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వెంకట్ రెడ్డి, సంపత్ కుమార్ ల సభ్యత్వాన్ని రద్దు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. మీలాగా అధికార అహంకారంతో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించడం లేదన్నారు. స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణ చెప్పాల్సింది పోయి సిగ్గు లేకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాట్లాడడం దొంగేదొంగ అన్నట్లుగా



ఉన్నదని రఘుపతి గౌడ్ ఎద్దేవా చేశారు. జగదీశ్వర్ రెడ్డి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని స్పీకర్ కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కొన్ని వర్గాలు, కుటుంబాలకే గౌరవం దక్కాలి మిగతా వర్గాలకు గౌరవం దక్కకూడదు అన్నట్లుగా బీఆర్ఎస్ తీరు ఉన్నదని ఈ ధోరణి సరైంది కాదని పేర్కొన్నారు.




## ప్రాథమికస్థాయి విద్యార్థులకి,కృత్రిమ మేధా వినియోగం:

**జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి డి. వాసంతి**

*( పరకాల ప్రభాత వార్త )*

ఉపాధ్యాయుల విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కక్కిరాలపల్లి పాఠశాలకు జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి డి. వాసంతి విచ్చేశారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు కంప్యూటర్లలో కృత్రిమమేధా వినియోగంతో విద్యను



నేర్చుకోవడంలో మెళుకువలను నేర్పించడానికి ల్యాబ్ ప్రారంభించారు. ఉపాధ్యాయుల ద్వారా శిక్షణా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్, పర్యవేక్షణాధికారి శ్రీనివాస్, మండల విద్యాధికారి ఆనందం సర్పంచ్ రమేష్ గారు, కక్కిరాలపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రామకృష్ణ మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు సి కృష్ణమూర్తి ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ గుండపు సుభద్ర. ప్రాథమిక పాఠశాల స్వర్ణలత అమ్మ ఆదర్శ పాఠశాల చైరెపర్సేన్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అరుణ, కుమార్, జ్యోతి. ఉదయిశ్రీ, కిరణ్మయి. అస్మత్ పాషా , మాధవి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు ..

## బహుజన కులాల రాజ్యాధికార సాధకుడు కాన్షీరాం

**బీఎస్పీ రాష్ట్రకార్యదర్శిశనిగరపు రాజు**

*పరకాల మార్చి 15 (ప్రభాత వార్త)*

బహుజన కులాల రాజ్యాధికార సాధకుడు కాన్షీరాం అనిబీఎస్పీ రాష్ట్రకార్యదర్శిశనిగరపు రాజు అన్నారు.శనివారం పరకాల పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్శీరాం 91వ జయంతి కార్యక్రమాన్ని పోచమ్మ గుడి నుండి బస్టాండ్ మీదుగా అంబేడ్కర్ సర్కిల్ వరకు ర్యాలీ గా వెళ్ళి కాన్షీరాం చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పరకాల నియోజకవర్గ అధ్యక్షుడు కాకి శరత్ చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు హాజరై మాట్లాడుతూ భారతదేశంలో అట్టడుగు వర్గాలకు బహుజన కులాలకు రాజ్యాధికారం రుచి చూపించి బహుజన కులాలు రాజ్యాధికారాన్ని సాధించుకోగలమని నిరూపించి బహుజన కులాలకు ఆత్మగౌరవాన్ని ఆత్మస్థైర్యాన్ని నింపిన గొప్ప రాజనీతిజ్ఞుడు కాన్షీరాం అన్నారు. భారతదేశ రాజకీయాలను ఒక కుదుపు కుదిపి బహుజన కులాల వైపు అగ్రకులాలు చూసే స్థాయికి తీసుకెళ్లిన రాజకీయ దురంధరుడు కాన్షీరాం,బహుజన కులాలకు రాజ్యాధికారాన్ని సాధించి అగ్రవర్ణ పార్టీల కంచుకోట అయిన ఉత్తరప్రదేశ్ లో బహుజన రాజ్యాన్ని నిర్మించి మనువాద నాయకుల గుండెల్లో నిద్రపోయిన బహుజన కులాల రాజ్యాధికార సాధకుడు కాన్షీరాం అని శనిగరపు రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల వినయ్, అంబేడ్కర్ నియోజకవర్గ ఇంచార్జి అమ్మ సాంబయ్య, కర్రె రమేష్, ముత్యాల నరేందర్, పసుల బిక్షపతి, దుర్గాప్రసాద్,మేకల విష్ణు, పసుల రాజు, నాగుల పవన్ కళ్యాణ్, మడికొండ రవళి,శనిగరపు అనిల్, మారపెల్లి హరీష్, రాహుల్, మనోజ్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారులు హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

ఉమ్మడి భూపాలపల్లి జిల్లా
వినియోగదారుల మండలి అధ్యక్షుడు
చల్లగురుగుల మల్లయ్య



**ములుగు, మార్చి 15, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మార్చి 15 ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ, జిల్లా వినియోగదారుల మండలి ఆధ్వర్యంలో అవగాహన చైతన్య కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి భూపాలపల్లి జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షులు చల్లగురుగుల మల్లయ్య పాల్గొన్నారు. "ప్రపంచ వినియోగదారుల దినోత్సవం ప్రతి ఏటా మార్చి 15 వ తేదీన జరుపుకుంటామని, ఈ సంవత్సరం "స్థిరమైన జీవన శైలికి ఒక సరైన పరివర్తన" అను అంశాన్ని ఎంపిక చేసి అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని, ప్రకృతిని పర్యావరణాన్ని పరిరక్షి స్తూ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ, రాబోయే తరాలకు సరైన వాతావరణాన్ని కల్పించడం మన బాధ్యత అని, మన అవసరం మేరకు వస్తువు లను, పరికరాలను కొనుగోలు చేసే క్రమంలో అసలు, నకిలీలను గుర్తించి బిల్లులు తీసుకొని భద్రపరచు కోవాలని, ఆరోగ్యాన్ని ఇచ్చే ఆహార పదార్థాలను, పండ్లు, కూరగాయలు తదితర సరుకులను సరైనవి చూసి కొనుగోలు చేసుకోవాలని, అనారోగ్యాన్ని కలిగించే కల్తీ, నకిలీ వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను కొనే క్రమంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకొని భద్రపరచి ఉంచుకోవాలని, ఒకవేళ నాణ్యత లేని, లోపభూయిష్ట మైనవిగా తేలితే వినియోగదారుల కోర్టుకు ఫిర్యాదు చేసి నష్ట పరిహారం పొందే అవకాశం ఉంటుందని అన్నారు". ప్రస్తుత కాలంలో మన ఆహారపు అలవాట్లే ఆరోగ్యాన్ని నిర్దేశిస్తున్నాయని, హానికరం కాని ఆహార పదార్థాల్ని ఎంపిక చేసుకొని వినియోగించా లని, అందుకనుగుణంగా స్థిరమైన జీవన శైలికి ఒక పరివర్తన అవసరమని అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా పౌరసరఫాలశాఖ ఇన్చార్జి అధికారి మరియు మేనేజర్ బి. శ్రీరామ్ పతి, డిప్యూటీ తహసీల్దార్లు నితీష్, రామ్ చందర్, డాట ఎంట్రీ ఆపరేటర్ రాకేష్, ములుగు, భూపాలపల్లి వినియోగదారుల మండలి కోశాధికారి సంగ రంజిత్, సభ్యులు చుంచు రమేష్, చల్లగురుగుల రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్యాతం రాజేందర్ ఉపాధ్యాయులు శిరుప సతీష్, పిట్టల మల్లయ్య, హమీద్ , మదన్ మోహన్ , మల్లయ్య, చంద్రమౌళి, జాఫర్ అలీ, సత్యం, రజిత,

# హోంగార్డును సన్మానించిన ఎస్పీ

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,



పదవి విరమణ పొందిన హోంగార్డ్ సాంబయ్యకి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోల కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ డిపార్ట్మెంట్లో 40 సంవత్సరాల విధి నిర్వహణ పూర్తి చేసుకుని శనివారం పదవీ విరమణ చేసిన హోంగార్డ్ సాంబయ్య కి జిల్లా పోలీస్ కార్యాలయంలో ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపీఎస్ శాలువా కప్పి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి ఐపీఎస్ మాట్లాడుతూ...హోంగార్డు సాంబయ్య పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని కొనియాడారు. పోలీస్ విభాగంలో సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువలేమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని అన్నారు" పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు" అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారన్నారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ స్వామి, పదవి విరమణ పొందిన సాంబయ్య కుటుంబ సభ్యులు, తోటి సిబ్బంది పాల్గొన్నారు.

# స్కూల్ విద్యార్థులకు వడదెబ్బ తగలకుండా చర్యలు తీసుకోవాలి

డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాలరావు



**ములుగు, మార్చి 15, ప్రభాతవార్త :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లోని సమావేశం మందిరంలో ఈరోజు , మాతా శిశు సంరక్షణ బృంద సిబ్బంది మరియు ఆర్బిఎస్కె ప్రోగ్రాం సిబ్బంది సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలకు బాలింతలకు మరియు స్కూల్ పిల్లలకు వడదెబ్బ నుండి రక్షణ పొందుటకు ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని, వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్, ఆరోగ్య కార్యకర్త మరియు ఆశా కార్యకర్తల సమన్వయంతో శిశు సంరక్షణ సిబ్బంది, నిర్దిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకుని ప్రణాళికల యుతంగా, గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు నిరంతర పరీక్షలు నిర్వహించాలని, గర్భిణీ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుపాలని, గర్భిణీ స్త్రీలలో రక్తహీనతను గుర్తించి వారికి పోషకాహార పట్ల అవగాహన కల్పించాలని, సాధారణ కాన్పు ఉపయోగాలు మరియు సిజేరియన్ కాన్పు వల్ల జరిగే నష్టాలను గర్భిణీ స్త్రీలకు వివరించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో నే ప్రసూతులను చేయించుకోవాలనే విషయాలపై గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని, తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని, సమయానుకులంగా పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని బాలింతలకు తెలియజేయాలని, డి ఎం ఎన్ హెచ్ ఓ గోపాల్ రావు తెలిపారు. అలాగే ఆర్బిఎస్కె కార్యక్రమంలోని భాగంగా జిల్లాలోని అన్ని హాస్టలను, పాఠశాలలను మరియు అంగన్వాడి సెంటర్లలోని స్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించాలని, పాఠశాల మరియు హాస్టల్ విద్యార్థులకు వడదెబ్బ వల్ల కలిగే నష్టాలను తెలియజెప్పి తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల స్కూలు విద్యార్థులకు అవగాహన కల్పించాలని, వారికి ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. విపిన్ కుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. శ్రీకాంత్, డాక్టర్. పవన్ కుమార్, డాక్టర్ .రణధీర్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు ఆర్బిఎస్కె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ నరహరి, ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం డాక్టర్స్ సిబ్బంది ,మాతా శిశు సంరక్షణ వైద్యులు మరియు సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలి

**ములుగు, మార్చి 15, ప్రభాతవార్త :** ములుగు మార్చి 15: 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలని బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ బీసీబిల్లుకు కేంద్ర ప్రభుత్వ మద్దతు కోరుతూ ఈనెల 19వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఢిల్లీలో అఖిల పక్ష ఎంపీల మద్దతు సమీకరించడానికి చలో పార్లమెంట్ ను ఈనెల 19వ తేదీన నిర్వహి స్తున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా సమగ్ర కులగాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 50 శాతం రిజ ర్వేషన్ కల్పించాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ఓ బి సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.






# మొక్కజొన్న విత్తనోత్పత్తి క్షేత్రాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాత వార్త,



వాజేడు వెంకటాపురం మండలాలలో బహుళ జాతి విదేశీ మొక్కజొన్న విత్తనాలు సాగుతో పంట నష్టపోయిన రైతుల అంశంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిమాణాల పై జిల్లా వ్యవసాయ శాఖ దృష్టి సారించింది. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సూచనల మేరకు దీతితిగిగిది శాస్త్రవేత్తలు వాజేడు వెంకటాపురం మండలాలలో మొక్కజొన్న సాగు చేసిన వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగులో రైతులు అనుసరించిన వ్యవసాయ పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగులో నష్టపోయిన రైతులకు సంబంధించి సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు దిలీప్ కుమార్, నాగభూషణం, విశ్వతేజ్, మండల వ్యవసాయ అధికారి నవీన్, ఏఈఓ శ్యాం పాల్గొన్నారు

# కొలువుదీరిన నూతన మార్కెట్ కమిటీ



**వాజేడు ప్రభాతవార్త** నుగూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం శనివారం చర్ల లో కొలువుదీరింది. చైర్మన్ గా ఇర్పా శ్రీను, వైస్ చైర్మన్ గా వాజేడు మండలానికి చెందిన పూనెం రాంబాబు, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పూనెం రాంబాబు మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించిన రాష్ట్ర అటవీశాఖ అభివృద్ధి చైర్మన్ పొందేం వీరయ్య కి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు.

# ఆర్థిక సహాయం

**వాజేడు ప్రభాత వార్త** వాజేడు మండలం సుందరయ్య కాలనీ గ్రామానికి చెందిన తీళీళీ నాయకులు లక్కీ శెట్టి ఏసు అనారోగ్యంతో అకాల మృతి చెందగా శనివారం సుందరయ్య కాలనీలోని వారి స్వగృహంలో దశదినకర్మలకు హాజరైన బి ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షుడు పెనుమల్లు రామకృష్ణారెడ్డి ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. తీళీళీ పార్టీ మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని వాళ్ళ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పినారు. ఏసు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో బి ఆర్ యస్ పార్టీ జిల్లా నాయకులు పాయం జానకి రమణ, నాంపల్లి లక్ష్మీ నారాయణ, ముత్తేబోయిన గిరిబాబు, మొడెం నాగరాజు, పొడపాటి ముత్తయ్య, దనిశెట్టి కేదారేశ్వర్, ముత్తేబోయిన శ్రీను, మరియు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పశువుల అక్రమ రవాణా, గంజాయి నిర్మూలన పై కఠిన చర్యలు

ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ.

**ఏటూరునాగారం రూరల్,మార్చి 15, ప్రభాత వార్త** : ములుగు జిల్లా ఎస్పీ శబరిష్. ఉత్తర్వుల మేరకు ఏటూరునాగారం సబ్ డివిజన్ లో పశువుల అక్రమ రవాణాకు మరియు గంజాయి నిర్మూలన కి అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారు. 2024 సంవత్సరములో అక్రమంగా పశువులను తరలిస్తున్న వారిపై ఏటూరునాగారం సబ్ డివిజన్ లో 10 కేసులు నమోదు చేసి 162 పశువులను సంరక్షించి గోశాలలకు తరలించడం జరిగింది. ఇట్టి 10 కేసులలో 42 మంది నేరస్తులను అరెస్టు చేయడం జరిగింది. కాగా ఈ సంవత్సరం అనగా 2025 లో జనవరి 1 నుండి నేటి వరకు అక్రమంగా పశువులను తరలిస్తున్న వారిపై 10 కేసులు నమోదు చేసి అట్టి 10 కేసులలో 26 మంది నేరస్తులను అరెస్టు చేయడం జరిగింది. ఇట్టి 10 కేసులో 169 పశువులను సంరక్షించి గోశాలలకు తరలించడం జరిగింది.గంజాయి వంటి మత్తు పదార్థాలకు సంబంధించి ఏటూరునాగారం సబ్ డివిజన్ లో 2024 సంవత్సరంలో మొత్తం 10 కేసులు నమోదు చేసి 13,74,825 విలువ కలిగిన 4805 కేజీ ల గంజాయిని స్వాదినం చేసుకోవడం జరిగింది, ఇట్టి 10 కేసులలో మొత్తం 38 మంది నేరస్తులు పాల్గొనగా 37 మంది నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలియజేశారు. 2025 సంవత్సరం జనవరి నుండి నేటి వరకు 01 కేసు నమోదు చేసి 63,000 విలువ కలిగిన 2547



కేజీ ల గంజాయిని స్వాదినం చేసుకోవడం జరిగిందని, ఇట్టి 01 కేసులో మొత్తం (04) నలుగురు నేరస్తులు పాల్గొనగా వారిలో (03) ముగ్గురు నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలియజేశారు.గంజాయి రహిత సమాజం కోసం ఏటూరునాగారం సబ్ డివిజన్ పోలీస్ అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారు. హై స్కూల్ స్థాయి నుండి డిగ్రీ కాలేజీ స్థాయి వరకు మరియు ఏటూరునాగారం సబ్‌డివిజన్ లో అన్ని గ్రామాల వారీగా గంజాయి నిర్మూలన కోసం "యాంటీ డ్రగ్ వారియర్స్" పేరుతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది, వాటిని నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుంది.ఏటూరునాగారం సబ్ డివిజన్ లో ఎఎస్పీ స్థాయి నుండి ఎస్ఐ స్థాయి వరకు అందరూ పోలీస్ అధికారులు ప్రభుత్వ, ప్రవేటు హైస్కూల్, ఇంటర్, డిగ్రీ కాలేజీలలో ఉన్న అధ్యాపకుల సహాయంతో అక్కడికి నేరుగా వెళ్లి గంజాయి నిర్మూలన పై విద్యార్థిని, విద్యార్థులలో అనేక అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాము. గంజాయి మరియు మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహనా కోసం సబ్ డివిజన్ మరియు జిల్లా స్థాయిలో యువత కి వాలీబాల్ టోర్నమెంట్ కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు రెండు వేల మంది యువ క్రీడాకారులు పాల్గొన్నారు.ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలో గంజాయి కేసులో ఉన్నటువంటి పాత నేరస్థులపై సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేయడం జరిగింది, నిరంతరం వారిపై నిఘా పెంచడం జరుగుతుంది.ఏటూరునాగారం సబ్ డివిజన్ లో యాంటీ నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ బృందాలతో అన్ని అనుమానిత ప్రదేశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం నిత్యం తనిఖీలు చేయడం జరుగుతుంది. ఇటువంటి అనేక కార్యక్రమాలను నిర్వహించి గంజాయి నిర్మూలన కోసం ములుగు పోలీసు ఎనలేని కృషి చేస్తుంది అని తెలియజేయడం జరిగింది.ప్రజలకు హాని కలిగించే గంజాయి వంటి మాదకద్రవ్యాల రవాణా గురించి ఎవరి వద్ద అయినా ఖచ్చితమైన సమాచారం ఉంటే పోలీస్ శాఖకు వెంటనే డయాల్ 100కి గాని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి గాని కాల్ చేసి సమాచారం తెలియజేయాలనీ ప్రజలను కోరుకుంటూ, అలాంటి నేరస్థులపై పోలీసులు తప్పకుండ కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరుగుతుంది.ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం సమర్ధవంతంగా పనిచేస్తున్న పోలీస్ అధికారులను ములుగు ఎస్పీ శబరీష్ అభినందించారు.

# జగదీశ్ రెడ్డి సస్పెండ్ పై తీవ్ర నిరసన

*ఏటూరునాగారం రూరల్,మార్చి 15, ప్రభాతవార్త :*

ఏటూరునాగారం మండల పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు, స్వంత నియోజక వర్గంలో సమస్యల పరిష్కారానికి చొరవ చూపెట్టడం లేదని మంత్రి సీతక్క ని మీడియా సమావేశంలో ఎండగట్టిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్షి ్మనర్సింహారావు. అసెంబ్లీలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సస్పెండ్ పై తీవ్రంగా ఖండించారు. హేయమైన చర్యకు నిరసన తెలిపే స్వేచ్చను కూడా కోల్పోయమన్నారు. పోలీసులతో అడ్డుకుని నిరంకుశ పాలన కాంగ్రేస్ ప్రభుత్వం చేస్తుందని, ములుగు నియోజక వర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న సీతక్క ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు.పనులను ఆంధ్ర కాంట్రాక్టర్లకు అప్పగించటంతో నాణ్యత లోపం స్పష్టంగా కనబడుతుంది అన్నారు.గోదావరి నది పరివాహక ప్రాంతంలో సారవంతమైన భూములు ప్రతీ యేట వరద ముంపునకు గురై రైతులు నష్టపోతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 133 కోట్లతో కరకట్ట పనులు చేపట్టారు. ఆ పనులను ప్రారంభించినట్లే చేసి నిలిపి వేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన రైతు బంధును పూర్తి స్థాయిలో అమలు చేసి రైతులను ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు.మంగపేట మండలం కమలాపురం బిల్ట్ కర్మాగారం ప్రారంభం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసింది. కార్మాగారం ప్రారంభమయ్యేలా చేసి కార్మికులకు న్యాయం చేయాలన్నారు. దొడ్ల వద్ద జంపన్నవాగు పై బ్రిడ్జీ నిర్మాణం నిలిచిపోయి గిరిజన ప్రాంతాలైన కొండాయి, మల్యాల, ఐలాపూర్ గ్రామాల వాసులు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నా బ్రిడ్జి పనులు మొదలు పెట్టలేదు. కన్నీళ్ళను కార్చడం కాదు బాధితుల కన్నీళ్లు తుడవాలని ఎద్దేవా చేశారు. గోదావరి తీర ప్రాంత రైతుల ప్రధాన పంట మిర్చి గిట్టుబాటు ధర లేక మిర్చీ రైతులు ఆర్దికంగా నష్టపోతున్నారు.మద్దతు ధర క్వింటాకు 25 వేలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆరు హామీలతో గద్దనెక్కిన కాంగ్రేస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుతో బుద్ది చెబుతారన్నారు. ఇక నుండి ప్రజా సమస్యలపై నిత్యం నిరసనల ద్వారా పోరాడుతామని బిఅర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష ్మణ్ బాబు తెలియజేశారు.

# కృత్రిమ మేధో బోధన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం..

జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్..

**కాటారం. మార్చి 15, ప్రభాతవార్త :** ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మేదతో బోధన కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా అట్టి విద్య విద్యుత్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉండని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ స్పష్టం చేశారు శనివారం కాటారం మండలంలోని చింతకాని ప్రాథమిక పాఠశాలలో పార్టీ విద్యా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పూర్తి అవగాహనను పెంపొందించుకొని అభ్యసన చేసి మంచి ఫలితాలు సాధించాలన్నారు వెనుకబడిన విద్యార్థులలో వారి అభ్యసన సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి అర్థవంతంగా విష బోధన చేపట్టడానికి విద్యాబోధన ఎంతో సహకరిస్తుందని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి శ్రీదేవి గారు ఏ ఎం ఓ లక్ష ్మణ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ , ప్రైమరీ స్కూల్ హెచ్ఎం దేవు నాయక్ అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ , ఉపాధ్యాయులు రాజబాబు శారద , రవీందర్, జయరాజ్ ,రాజారాం, హారిక, రమేష్, సురేష్ ,రాజు పాల్గొన్నారు



# ఏటూరునాగారం వార్త

## కలెక్టర్ గారు మా ఆరోగ్యాన్ని కాపాడండి

ప్రజారోగ్యం పట్టని అధికారులు

లక్ష్మీదేవి పేటలో రోడ్డు తవ్వి కంకర పోసి వదిలేశారు

లక్ష్మీదేవి పేటలో చెలరేగుతున్న దుమ్ము

రోగాల బారిన పడుతున్న ప్రజలు

**వెంకటాపూర్, మార్చి 15, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో చెలరేగుతున్న దుమ్ము కారణంగా ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఇంత జరుగుతున్న కనీసం దుమ్ము రేగకుండా చర్యలు చేపట్టాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళితే.., లక్ష్మీదేవి పేట గ్రామంలో ప్రధాన రహదారికి శాశ్వత మరమ్మతు చేసేందుకుగాను కాంట్రాక్టర్ రోడ్డును సుమారు 200 మీటర్లు తవ్వి కంకర పోసి వదిలేశారు. కంకర పూసి సుమారు నాలుగు నెలలు కావస్తున్న రోడ్డు వేయడంలో కాంట్రాక్టర్ నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారి అయిన ఈ రోడ్డుపై నిత్యం వివిధ రకాల వాహనాలు వెళుతూ ఉంటాయి. దీనితో వాహనాల కారణంగా చెల్లరేగుతున్న దుమ్ముతో గ్రామస్తులు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు. గ్రామానికి చెందిన కొంతమంది అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు స్పందించడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రధాన రహదారి పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఒకవేళ అది కుదరని పక్షాన దుమ్మురేయకుండా ప్రతిరోజు రోడ్డుపై నీరు పోసి చర్యలు చేపట్టేందుకు అధికారులను ఆదేశించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అగ్ని మంటల్లో అడవులు

బంజర నాంపెల్లి మద్యన కాలి కూలుతున్న చెట్లు,

రోడ్డుకు కమ్మిన పొగతో ఉక్కిరి బిక్కిరి,



**తాడ్వాయి ప్రభాతవార్త(మార్చి15)** అగ్నిమంటల్లో అడవులు కాలుతున్నాయి. తునికాకు పెరిగెందుకు కాంట్రాక్టర్లు అడవుల్లో నిప్పు పెడుతున్నారు .ఇందులో బాగంగానె తాడ్వాయినుండి బీరెల్లిరంగాపురం వెల్లెప్రధాన రోడ్డుకు నాంపెల్లిలో రోడ్డుకు అంటుకున్న అగ్గిమంటలు కాలుతూ మంటలు మండుతున్నాయి. నాంపెల్లిలో ప్రారంభమైన మంటలు కాలుతూ బంజర ఎల్లాపురం వరకు బాగా ఎగసిపడుతున్నాయి. అంతేకాకుండా అడవినుంచి వ్యాపించిన పొగరోడ్డంతా కమ్ముకుంది. రోడ్డువెంబడి వెల్లేప్రయణికులు ఉక్కిరి ,బిక్కిరి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీపరీతంగా పోగవ్యాపించింది. ప్రయణికులే ఇబ్బందులు పడుతున్నారంటే, అడవుల్లోని జంతువు ఏవిధంగా ఉంటాయే ఆలోచన చేయండి. మంటల్లో పెద్ద,పెద్దచెట్లు అంటుకుని కాలుతున్నాయి. అడవులు అంటుకుని కాలడం చూసిన ఫారెస్టు అధికారులు ప్రయణికుల సాయంతోనో స్వయంగానో రోట్టమండలు విరిసి మంటలను చల్లార్పవలసి ఉంది. కాని రోడ్డుకే అడవులు కాలుతుంటె,పట్టించుకోక పోవడం నిర్లక్షబావంగా ఉందని ఆరోపనులు వస్తున్నాయి. ఖరీదైనచెట్లు కాలు మంటల్లో కాలుతుండగా,వన్యప్రాణులు హారీమని చనిపోతున్నాయని విమర్షలు వస్తున్నాయి. మంటలు ఎగసిపడుతున్నాయి. ప్రదానరోడ్డుకు అటవీశాఖ ఆపీసు కూతవేటు దూరంలోనె ఉన్నాయి. రోడ్డుకు అవతలు ఫారెస్టు ఆపీసు ఉంది. ఇవతల జంతువు విభాగం రేంజి ఆపీసు ఉంది. అయినప్పటికి అడవులు కాలేవిషయం ప్రయణికులు పేద అధికారులు దృష్టికి పోయె ఉంటుంది. శనివారం మద్యాహ్నాం ప్రారంభమైన అడవులు కాలడం ఇప్పటికి అటవిశాఖ అధికారుల వెల్లకపోవడం నిర్లక్షంగా ఉందంటున్నారు. రాత్రివరకు కూడచల్లార్చలేదని ప్రయణికులు తెలిపారు.

## కొమ్మాల జాతర ప్రభబండ్లకు

# కేంద్రబిందువుగా నిలుస్తున్న గిర్నిబావి

### -నాటి రాజకీయ కొట్లాటలు

### పునరావృతం కానున్నాయా?



**నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త**

గిరిజనుల ఆరాధ్య దైవంగా నిలుస్తున్న గీసుగొండ మండలం కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతరకు కడుతున్న ప్రభబండ్లకు నర్సంపేట డివిజన్‌లోని దుగ్గొండి మండలం గిర్నిబావి సెంటర్ కేంద్ర బిందువుగా నిలుస్తుంది. శనివారం నాడు జరిగిన సంఘటనను చూస్తే దశాబ్దాల కాలం నాటి రాజకీయ కొట్లాటలు పునావృతం అవుతున్నాయనే అనుమానం ప్రజల్లో కలుగుతుంది. దైవ భక్తి అంటే శాంతికి మారుపేరుగా నిలిచి ప్రజలు శాంతియుతంగా జాతరకు వెళ్లి తమ మొక్కులను అప్పచెప్పుకొని కోరికలు తీర్చాలని భగవంతున్ని కోరుకుంటారు. కాని రాష్ట్రంలో ఎక్కడి లేనివిధంగా కొమ్మాల జాతర వస్తుందంటే నెల రోజుల ముందు నుంచే రాజకీయ ప్రాముఖ్యను సంతరించుకుంటుంది. ఈ ప్రాంతంలోని రాజకీయ పార్టీలు తమ ప్రాభల్యాన్ని నిరూపించుకోవడం కోసం ఆయా పార్టీల జెండాలతో ప్రభబండ్లను కడుతుంటారు. ఈ క్రమంలో గ్రామాలలో పోటాపోటిగా ప్రభబండ్లు కడుతూ డిజె డప్పుచప్పుళ్లు, డీజీలే, ఆటపాటలతో జాతరకు బయల్దేరుతుంటారు. ఈ సంస్కృతి 30 ఏళ్లనాడు కమ్యూనిస్టు, కాంగ్రెస్ పార్టీల మధ్య ఉండేది. కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉన్న నర్సంపేట నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో ప్రభబండ్లు కదులుతుంటాయి. నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎంసిపిఐ వ్యవస్థాపకుడు స్వర్గీయ మద్దికాయల ఓంకార్ 25 ఏండ్లు ఏకదాటిగా ఎమ్మెల్యేగా కొనసాగారు. ఓంకార్‌ను డీకొట్టడం కోసం కాంగ్రెస్ పార్టీ తరుపున ఆనాడు స్వర్గీయ పెండెం కట్టయ్య కాంగ్రెస్ పార్టీ తరుపున కొట్లాడే వాడు. ఈ క్రమంలో ఎర్రజెండాలతో కమ్యూనిస్టు ప్రభబండ్లు, కాంగ్రెస్ పార్టీ జెండాలతో ఆ పార్టీ ప్రభబండ్లు గ్రామాల నుండి బయల్దేరేవి ఈ ప్రభబండ్లు ముఖ్యంగా ఎడ్లబండ్లపైనే తయారు చేసేవారు. రాను రాను ట్రాక్టర్‌లపై ప్రభబండ్లను తయారు చేసి తమ ఆదిపత్యాన్ని చాటుకుంటున్నారు. కొమ్మాల జాతరకు అధిక సంఖ్యలో నర్సంపేట నియోజకవర్గం నుంచి అన్ని గ్రామాల్లో గిరిజనులతో పాటు గిరిజనేతరులు సైతం మొక్కులు చెల్లించుకునేందుకు పోతుంటారు. 2000 సంవత్సరం వరకు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల మధ్య ఆదిపత్య పోరు ఉండగా నియోజకవర్గంలో కమ్యూనిస్టుల ప్రాభాల్యం తగ్గిపోవడం టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం కావడంతో ప్రత్యేక తెలంగాణ పోరాటంలో టిఆర్ఎస్ పార్టీ బలోపేతం కావడంతో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకు దీటుగా బిఆర్ఎస్ ఎదగడంతో ఈ పార్టీల మధ్య ఆదిపత్య పోరు ఉండేది. 2014 ప్రత్యేక తెలంగాణ ఏర్పడి టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రధానంగా కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల మధ్యనే ప్రభబండ్ల పోటి జరుగుతుంది. ఒకప్పుడు జాతరకు పదుల సంఖ్యలో వచ్చిన ప్రభబండ్ల సంఖ్య నేడు వందల సంఖ్యలో పెరిగిపోయాయి. దీంతో పోలీసులకు శాంతిభద్రత పరిరక్షణ సవాలుగా మారిపోయింది. ఈ నియోజకవర్గం నుంచి కొమ్మాల జాతరకు పోయే ప్రభబండ్లు గిర్నిబావి సెంటర్ నుంచే పోవాల్సి ఉంటుంది. నర్సంపేట, వరంగల్ ప్రధాన రహదారిపై ఉన్న గిర్నిబావి సెంటర్‌కు మూడు దారుల నుండి ప్రభబండ్లు చేరుకుంటాయి. దుగ్గొండి మండలంతో పాటు చెన్నారావుపేట మండలానికి చెందిన కొన్ని గ్రామాల నుంచి అడవిరంగాపురం చాపలబండ, మందపల్లి గ్రామాల నుంచి గిర్నిబావికి చేరుకుంటాయి. అదేవిధంగా నల్లబెల్లి మండలంలోని కొన్ని గ్రామాల నుండి దుగ్గొండి మండలం కొన్ని గ్రామాల నుంచి దుగ్గొండి, వెంకటాపురం, తొగర్రాయి నుంచి గిర్నిబావికి చేరుకుంటాయి. అదేవిధంగా నర్సంపేట మండలానికి చెందిన గ్రామాల నుంచి ప్రభబండ్లు ప్రధాన రహదారి నుంచి గిర్నిబావికి చేరుకుంటాయి. ఇలా మూడు వైపుల నుంచి వచ్చిన వందలాది ప్రభబండ్లను కట్టడి చేయాలంటే పోలీసులకు కష్టంగా ఉంటుంది. ఇందుకోసం పోలీసుయంత్రాంగం అంతా గిర్నిబావినే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తుంటాయి. ఇక్కడ పోలీస్ టికెటింగ్ ఏర్పాటు చేసి భారీ గేట్లు పెట్టి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా వరుస క్రమంలో ప్రభబండ్లను కొమ్మాల వైపు మళ్లిస్తుంటారు. రాను రాను ప్రభబండ్ల జాతరగా మారి పార్టీలు ఒక ఛాలెంజ్‌గా తీసుకొని ప్రభబండి ముందు ఉండాలంటే తమ బండే ముందు ఉండాలనే అనే పోటితత్వాన్ని పెంచుకొని ఒకరికొకరు ముందుకు సాగుతుంటారు. ఈ క్రమంలో పోలీసులు గిర్నిబావి నుంచి మొదలుకొని కొమ్మాల ఆర్చితో పాటు దేవాలయం వరకు వందలాది మంది విధులు నిర్వహిస్తుంటారు. ఇదే కాకుండా గీసుగొండ, సంగెం, వరంగల్ వైపు నుంచి కూడా ప్రభబండ్లు వస్తుంటాయి. ఈ క్రమంలో ప్రభబండ్లను అదుపు చేయడానికి పోలీసులు ఎంతో శ్రమపడాల్సిన పరిస్థితులు ఉంటాయి. గత సంవత్సరం ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఎంతో నిబద్దతతో విధులు నిర్వహిస్తున్నప్పటికి స్వల్ప ఘర్షణలు జరిగాయి. ప్రధానంగా ఏ పార్టీ అధికరంలో ఉంటే ఆ పార్టీ ప్రాభాల్యం అధికంగా కనిస్తుంటుంది. అధికార పార్టీ నుంచే ఎక్కువ ప్రభబండ్లు కడుతుంటారు. దశాబ్ధ కాలంగా టిఆర్ఎస్ పార్టీ ప్రభబండ్ల ఆదిపత్యం కొనసాగితే దానికి దీటుగా కాంగ్రెస్ పార్టీ సైతం ప్రభబండ్లు కట్టేది. గత సంవత్సరం, ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభబండ్లు అధికంగా రావడం దీనికి దీటుగా టిఆర్ఎస్ పార్టీ వారు చాలెంజ్‌గా తీసుకొని ప్రభబండ్లను కట్టారు. జాతర ప్రారంభం రోజు గిర్నిబావి సెంటర్‌లో ప్రభబండ్లను నిలిపి అధికారంలో ఉన్న పార్టీ తమ ఎమ్మెల్యేను రప్పించుకొని ప్రభబండ్లను ప్రారంభించే ఆనవాయితీ ఉంటుంది. అదేవిధంగా ప్రతిపక్ష పార్టీ తరుపున కూడా ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యేను రప్పించుకునే ఆనవాయితీ ఉంది. గత సంవత్సరం మార్చిలో జరిగిన జాతరకు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో పాటు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరామ్‌నాయక్ సైతం హాజరయ్యారు. అదేవిధంగా శనివారం రోజున కూడా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో పాటు ప్రభబండ్లకు కొబ్బరికాయ కొట్టి ప్రభబండ్లను ప్రారంభించి వెళ్లిన అనంతరం కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల మధ్య జరిగిన ఘర్షణ వల్ల పోలీసులు లాటీ చార్జి చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా భారీగా లాఠి చార్జి జరగడంతో ఒక్కసారిగా గిర్నిబావి నియోజకవర్గం, వరంగల్ జిల్లా ఉలిక్కిపడినట్లయింది. ఎన్నడు ఎలాంటి అవాంచనీయ పరిస్థితులు జరగని పరిస్థితి నుండి తాజాగా రాజకీయ ప్రభబండ్ల ప్రాభల్యం అధికంగా పెరగడం ఆ ప్రధాన పార్టీలో పోటీగా ప్రభబండ్లను కట్టడం విపరీతమైన పరిస్థితులకు దారితీశాయి, ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే రాభోయే రోజుల్లో ఏవిధంగా ఉంటుందో అనే అనుమానాన్ని రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా భక్తికి సంబంధించిన అంశం కాబట్టి రాజకీయ పార్టీల నాయకులు ఓపికతో ఎలాంటి ఘటనలకు తావు లేకుండా తమ ప్రభబండ్ల యాత్రను కొనసాగిస్తే బాగుంటుందని పలువురు భావిస్తున్నారు.



## పాఠశాలకు వెళ్లే విద్యార్థినిలే లక్ష్యం

### డ్రగ్స్ ఇచ్చి కామాంధులకు బేరం

**ఖిలావరంగల్:మార్చ్15.ప్రభాతవర్త..**

వరంగల్‌లో ఓ కిలేడీ అరాచకాలు ఒళ్లు గగుర్పొడిచేలా చేస్తున్నాయి. అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తుమందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది. హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైన సదరు మహిళ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడింది. ఈజీ మనీ కోసం అలవాటు పడిన వారంతా పాఠశాల బాలికలే లక్ష్యంగా దారుణాలకు పాల్పడ్డారు. వరంగల్!!లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించే కిలేడీ స్కూళ్లకు వెళ్లే బాలికలతో పరిచయం పెంచుకునేది. అలా ఎంపిక చేసుకున్న బాలికలకు రోజూ మాటలు కలిపి తాను మంచిదాన్నని నమ్మించేది. బాగా పరిచయం ఏర్పడిన తర్వాత బయటకు వెళ్దామని చెప్పి కిడ్నాప్ చేసేది. అనంతరం బాలికలకు మత్తు పదార్థాలు ఇచ్చి అప్పటికే తన గ్యాంగ్!!కు టచ్లో ఉన్న మానవ మృగాలకు వారిని అప్పగించేది. వారంతా డ్రగ్స్ మత్తులో ఉన్న బాలికపై అత్యాచారం చేసి కామవాంఛలు తీర్చుకునే వారు. అనంతరం బాలికను తిరిగి ఆ మహిళకు అప్పగించేవారు. ఈ విధంగా బాలికలను వివిధ జిల్లాలకు సైతం కిలేడీ తిప్పేదని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే రెండ్రోజుల క్రితం మిల్స్ కాలనీలో ఓ బాలిక కిడ్నాప్ అయ్యింది. చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రెండ్రోజుల తర్వాత బాలిక తనంతట తానే ఇంటికి వచ్చేసింది. ఈ విషయం పోలీసులకు తెలపగా బాలికను ఆరా తీశారు. నిన్ను ఎవరు తీసుకెళ్లారు, ఎక్కడికి తీసుకెళ్లారంటూ పలు ప్రశ్నలు సంధించారు. ఓ మహిళ తనకు కొన్ని రోజుల క్రితం పరిచయం అయ్యిందని, బయటకు వెళ్దామని చెప్పి



తీసుకెళ్లిందని వెల్లడించింది. అనంతరం మత్తుమందు ఇచ్చిందని ఆ తర్వాత ఏం జరిగింతో తెలియదంటూ చెప్పుకొచ్చింది. ఈ మేరకు సదరు బాలికను ఆస్పత్రికి తీసుకెళ్లిన ఖాకీలు వైద్య పరీక్షలు చేయించారు. దీంతో డ్రగ్స్ పాజిటివ్!!గా తేలింది.

ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు కిలేడీ గ్యాంగ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వీరి ఆకృత్యాలు తెలుసుకున్న బాలికల తల్లిదండ్రులు భయంతో వణికిపోతున్నారు. ఒంటరిగా పిల్లలను పాఠశాలలకు పంపించాలంటేనే బెంబేలెత్తు తున్నారు. ఒక్క వరంగల్ నగరమే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్!!లు ఇంకేమైనా ఉన్నాయా? అనే ఆలోచనలో పడ్డారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్!!లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు..

## గిర్ని బావి వద్ద కాల్పులు జరగలేదు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త**



వరంగల్ జిల్లాలోని కొమ్మాల జాతర సందర్భంగా గిర్నిబావి ప్రాంతంలో ప్రభ బండ్లను వరుస క్రమంలో తరలి వెళ్లే క్రమంలో కొంత వ్యక్తులు మంది అత్యుత్సాహం ప్రదర్శించడంతో పాటు అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసుల ఆదేశాలను పాటించకుండా సదరు ముందుకు వెళ్లే క్రమంలో పోలీసులకు ప్రభ బండ్లను తరలించే వారి మధ్య తోపులాట మాత్రమే జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ స్పష్టం చేశారు. ఆ ఘటనలో తోపులాట మాత్రమే జరిగిందని అంతేకాని ఈ సంఘటన లో ఎలాంటి పోలీస్ కాల్పులు జరగలేదనీ అన్నారు. కాని కొన్ని ప్రచార మధ్యామాల్లో ఈ సంఘటన లో కాల్పులు జరిగినట్లుగా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నారాని ఎవరైనా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో వార్తలు సామాజిక మధ్యమాల్లో పోస్టులు పెట్టిన, వార్తలు రాసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.

# మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దుమాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి

## ములుగు డిఎస్పీ రవీందర్

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

ప్రస్తుత సమాజంలో యువత సన్మార్గంలో నడుచుకోవాలని మత్తు పదార్థాలకు బానిస కావద్దని ములుగు డిఎస్పి రవీందర్ పిలుపునిచ్చారు. మండలంలోని పాత నేరస్తులతో పాటు అనుమానిత వ్యక్తులకు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ములుగు డిఎస్పి రవీందర్ హాజరై వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పి రవీందర్ మాట్లాడుతూ.. యువత పెడదారిన వెళ్లొద్దని, ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలు సాధించాలని, సమాజానికి హాని చేసే మాదక ద్రవ్యాల నిర్మూలనకు మండలంలోని ప్రతి ఒక్కరూ తమవంతుగా కృషి చేయాలని, గంజాయి రహిత మండలంగా వెంకటాపూర్ ను తయారు చేసుకోవాలని, గంజాయి నిర్మూలన కోసం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయుల సహకారంతో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మత్తు పదార్థాల నిర్మూలనకు "యాంటీ డ్రగ్స్ వారియర్స్" పేరుతో కమిటీలు సైతం ఏర్పాటు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రజలకు హాని కలిగించే గంజాయి తో పాటు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా గురించి తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మండలంలోని పాత నేరస్థులపై, సస్పెక్టెడ్ వ్యక్తులపై ఎప్పుడు నిఘా ఉంటుందని, అంతేకాకుండా మండలంలో యాంటీ నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ బృందలతో తనిఖీలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. మండలంలో మత్తు పదార్థాల నివారణకు వెంకటాపూర్ పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని డిఎస్పి కొనియాడారు. అనంతరం ములుగు డిఎస్పి రవీందర్ తో పాటు ములుగు సిఐ శంకర్, వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్, పోలీస్ సిబ్బంది మండలంలోని వెల్తూర్లపల్లి క్రాస్ వద్దకు చేరుకొని రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై డీఎస్పీ రవీందర్ కమిటీ సభ్యులతో చర్చించారు.



## మొక్కల పెంపకానికి కావలసిన జాగ్రత్తలు తీసుకోవాలి..

### నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

### బాలసముద్రం లోని నర్సరీలను క్షేత్ర స్థాయి లో పరిశీలన.

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

మొక్కల పెంపకానికి వీలుగా నర్సరీల్లో అదనపు షెడ్ లు ఏర్పాటు చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు.హన్మకొండ పరిధి లోని బాల సముద్రం లో బల్దియా నిర్వహిస్తున్న రెండు నర్సరీలను మేయర్ శనివారం క్షేత్ర స్థాయి లో సందర్శించి చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వన మహోత్సవానికి ఇప్పటినుండే పగడ్బంది ఏర్పాట్లు చేసుకోవాలని సూచించిన మొక్కల లక్ష్యాన్ని చేరుకోవడానికి మెడిసినల్ పండ్లు పువ్వుల మొక్కల పెంపకం చేపట్టాలని నర్సరీల్లో ఖాళీ ప్రాంతాల్లో మొక్కలను పెంచడానికి వీలుగా ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ షెడ్ లను ఏర్పాటు చేయాలని నర్సరీల నుండి పంపిణీ జరిగే ప్రతి మొక్క సమాచారం రిజిస్టర్ లో నమోదు చేయాలని నర్సరీ లో గల స్టోర్ రూం ను పరిశీలించి మొక్కల పెంపకం లో ఉపయోగించే పరికరాలను గురుంచి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.రామాలయం ప్రాంతం లో నూతనం గా నర్సరీ ఏర్పాటు చేయడానికి సిద్ధం చేయాలని పక్కన నిర్మాణం చేస్తున్న యజమానులు గృహ వ్యర్థాలు (డి ఎన్ సి) ఇందులో వేస్తున్నందున వారికి నోటీసులు అందజేసి శుభ్రం చేయించేలా చూడాలని చరవాని ద్వారా శానిటరీ ఇన్స్పెక్టర్ కు సూచించారు.నూతనం గా నర్సరీ ఏర్పాటు చేసే ప్రాంతాన్ని శుభ్రం చేయించి అందుబాటు లోకి తీసుకురావాలని మేయర్ అన్నారు. సుందరీకరణ లో భాగం గా మీడియన్ లలో ఏర్పాటు చేసే ఆకర్షణీయ మొక్కలను నర్సరీల్లో పెంచేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో హార్టికల్చర్ అధికారులు రమేష్ లక్ష్మా రెడ్డి హార్టికల్చర్ అసిస్టెంట్ లు ప్రిన్సి ప్రియాంక అనూహ అశ్విని తదితరులు పాల్గొన్నారు.



# యూజీసీ నూతన నిబంధనల ముసాయిదాను వెనక్కి తీసుకోవాలి

### -నూతన జాతీయ విద్యావిధానం ప్రతిఘటిస్తాం

### -ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 15 ప్రభాతవార్త :*

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యు) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ ఎస్‌డిఎల్‌సిఈ జాఫర్ నిజాం సెమినార్ హాల్‌లో బిజెపి కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన యుజిసి నూతన నిబంధనల ముసాయిదాను వ్యతిరేకిస్తూ శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తలుగా హాజరైన పీడీఎస్‌యు జాతీయ నాయకులు పి.మహేష్, పూర్వ టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగేశ్వరరావులు మాట్లాడుతూ యూనివర్సిటీలకు నిధులను సమకూర్చుడానికి ఏర్పడిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) దాని పరిధిని దాటి నేడు నూతన నిబంధనల ముసాయిదాను విడుదల చేసిందని ఇది పూర్తిగా అప్రజాస్వామికమన్నారు. కళాశాలలో, యూనివర్సిటీలలో అసిస్టెంట్, ప్రొఫెసర్, వైస్‌చాన్సలర్ నియామకాల్లో నిబంధనలను సడలించారని, సెర్చ్ కమిటీల్లో రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను కాలరాయడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. అధ్యాపక నియామకాలకు సంబంధించిన రిజర్వేషన్స్‌పై ఎటువంటి స్పష్టత ఇవ్వలేదని వీటితో ఉన్నత విద్యను అభ్యసించి వెనుకబడిన సామాజిక వర్గాల వారు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. దీంతో విద్య పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు మరింత దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా నూతన ముసాయిదాలో వైస్ ఛాన్సలర్ నియామకాల్లో కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులను, ప్రైవేటు వ్యక్తులను, అనుభవం లేనివారిని వీసీలుగా నియమించే వెసులుబాటు కల్పించుకున్నారని దీని ద్వారా ఆర్ఎస్ఎస్, సంఘ్‌పరివార్ కు చెందిన వారే ఇక నుండి వీసీ లుగా చలామణి అవుతారని అన్నారు. కార్పొరేట్ నూతన జాతీయ విద్యా విధానం 2020 అమలులోకి వచ్చి అన్ని యూనివర్సిటీలలో కోర్స్‌ఫీజులు, ఎగ్జామినేషన్ ఫీజులు భారీగా పెరిగాయన్నారు. తీవ్రమైన ఆర్థిక భారంతో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రంలోనే రేవంత్ రెడ్డి సర్కార్ నూతన జాతీయ విద్యా విధానం 2020, యూజీసీ ముసాయిదానం వెనక్కి తీసుకోవాలని అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలన్నారు. యూజీసీ నిబంధనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర విద్యార్థులు ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, ఏఐడీఎస్ఓ నాయకులు, మధుసూదన్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు నాగరాజు, రాచర్ల బాలరాజు,మర్రి మహేష్, పవన్, గణేష్, పండు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.







## రామప్పను సందర్శించిన జపాన్ దేశస్తులు

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శనివారం జపాన్ దేశపు ఎంబసీ అధికారి రైతా



సైటో, జపాన్ యూట్యూబర్స్ మయో, ఇండి క్రరీ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు పూజలు చేసి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ విశిష్టత, శిల్పకళా నైపుణ్యం గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువు అందాలను తిలకించారు.

## పన్ను వసూళ్లలో వేగం పెంచండి బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

### పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్ష.

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలో పన్నుల వసూళ్లలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శనివారం డిప్యూటీ కమిషనర్లు పన్నుల అధికారి తో పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించి వేగవంతంగా వస్తువులు



చేయడానికి తగ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుతుందని కేవలం 15 రోజులు మాత్రమే పన్నులు వసూలు చేయడానికి అవకాశం ఉందని కావున రెవెన్యూ అధికారులు సిబ్బంది నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోవడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, జి ,రవీందర్, పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

అంతర్గాం టిటిఎస్‌లో నివాసముండే అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇండిబెల్లి రవీందర్‌కు గత కొన్ని రోజుల క్రితం గుండెకు శాస్త్ర చికిత్స జరిగింది. ఈ మేరకు శనివారం రవీందర్‌ను రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా రవీందర్ కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ఆయన వెంట అంతర్గా మాజీ ఉప సర్పంచ్ శశి కుమార్, పెద్దంపేట ఎంపిటిసి కొలిపాక మనోహర్ రెడ్డి, రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.



జనగామ వార్త

## స్టేషన్‌ఘన్పూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన సీపీ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శనివారం స్టేషన్‌ఘన్పూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తొలిసారిగా సందర్శించారు. శనివారం మధ్యాహ్నం పోలీస్‌స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలు, సిబ్బంది గృహ సముదాయాన్ని పరిశీలించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలు శాంతి భద్రతలకు సంబంధించి అక్కడ ఎలాంటి ఫిర్యాదులు వస్తాయి. పోలీస్ స్టేషన్ పనిచేస్తున్న సిబ్బంది వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వేణు ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనలో భాగంగా శివునిపల్లె గ్రామశివారు ప్రాంతంలో జరిగే బహిరంగసభకు ఏర్పాటు చేయాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రధానంగా, సభాస్థలి, హెలిపాడ్‌ల వద్ద పోలీస్ బందోబస్త్, అలాగే వాహన పార్కింగ్, ట్రాఫిక్ క్రమబద్ధికరణతోపాటు సభకు తరలివచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలపై సీపీ సంబంధిత పోలీస్ అధికారులతో సమీక్షించారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి

రఘునాథపల్లి, మార్చి15 ప్రభాతవార్త :

నేడు స్టేషన్‌ఘన్‌పూర్‌లో 800 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్య క్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ శనివారం ఒక ప్రకటన తెలిపారు. వాహనదారులు కార్యకర్తలు నేడు మండలంలోని అన్ని గ్రామాల నుండి వెళ్లే వాహనాలు కోమల్ల, గోవర్ధనగిరి, కుర్చపల్లి గ్రామాలు పార్టీ నాయకులు ఇప్పగూడెం మీదుగా సభాస్థలికి చేరుకోవాలని, ఇబ్రహీంపురం, ఫతేషాపురం, నిడిగొండ, నారాయణపురం, బాలాజీపేట, కన్నయ్యపెల్లి, కోడూరు, గబ్బెట, రామన్నగూడెం గ్రామాలు ఇప్పగూడెం మీదుగా మేకలగట్టు, మండల గూడెం, కిలే షాపూర్, ఆంధ్రతండా, జాఫర్ గూడెం, అసరాపెల్లి, వెల్ది, రఘునాథ్ పల్లి గ్రామాల ప్రజలు కంచనపల్లి మీదుగా రావాలని తెలియజేస్తూ ఉదయం 10గంటలకే బయలుదేరాలని మధ్యాహ్నం ఒంటిగంటకు గౌరవ శాసనసభ్యులు కడియం శ్రీహరి అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మండల ప్రజలు ఘన స్వాగతం పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ అభిమానులు, కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## ఆరోగ్య ఉపకేంద్రానికి బీరువా కుర్చీలు అందచేత

రఘునాథపల్లి, మార్చి15 ప్రభాతవార్త :



రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రానికి గుర్రాల చంద్రమ్మ జ్ఞాపకార్థంగా ఆమె కుమారుడు గుర్రాల లక్ష్మణ్ శనివారం బీరువా, కుర్చీలు అందచేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం బి.యశోద, ఆశ వర్కర్లు రాజకుమారి, సరస్వతి, అనిత, గ్రామపెద్దలు, యువకులు రాసమల్ల యాదగిరి, బత్తిని మల్లేష్‌గౌడ్, గోన సుధాకర్‌రెడ్డి, యారా వెంకట్‌రెడ్డి, చెంచుమల్లారెడ్డి, రమేష్‌రెడ్డి, గుర్రాల ప్రభాకర్, ఆరేళ్ల బిక్షపతి, కావాటి దానయ్య, జీడిగంటి నాగరాజ్, రాగులఎల్లయ్య, మారపాక దుర్గాప్రసాద్, చెంచు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# 21న గౌడ్‌ల ధర్నా జయప్రదం చేయాలి

జనగామ టౌన్, మార్చి15 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా పేరు పెట్టాలని గౌడ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల21వ తేదీన తలపెట్టిన ఒక రోజు దీక్షా కార్యక్రమమును విజయవరం చేయాలని గౌడ సంఘాల నాయకులు కోరారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని గాయత్రి గార్డెన్స్ ఆవరణలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని గోపా నాయకులు కన్నా పరశురాములు గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమమునకు గౌడ ఐక్యసాధన సమితి రాష్ట అధ్యక్షులు అంబాల నారాయణగౌడ్, గౌడ సంక్షేమ సంఘం వంగ సదానందం గౌడ్, అంబాల ఆంజనేయులు గౌడ్, బాల్నె వెంకట మల్లయ్య గౌడ్, దూడల సిద్ధయ్య గౌడ్, నామాల శ్రీనివాస్ గౌడ్, మెరుగు బాలరాజు గౌడ్, మార్క ఉపేందర్‌గౌడ్, అంబాల రఘునాథ్‌గౌడ్, గడ్డం మనోజ్ కుమార్‌గౌడ్, బైరగోని యాదగిరిగౌడ్, బూడిద నర్సయ్య గౌడ్, గూడే టి రామచందర్ గౌడ్, తండా రమేష్ గౌడ్, అంబాల సంపత్ గౌడ్, బైరి బాలరాజు గౌడ్, బాల్నే వెంకటేష్ గౌడ్, పొడిశెట్టి వెంకన్న గౌడ్, మూల వెంకటేశ్వర్లు గౌడ్, దూడల రాజాసంపత్ గౌడ్, బైరగోని రఘు గౌడ్, గైని శ్రీనివాస్ గౌడ్, పగిడిపల్లి రాజు గౌడ్, అంబాల వెంకటేష్ గౌడ్ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రైతులపట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం

**- ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి**

**- సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో**

బచ్చన్నపేట, మార్చి15 ప్రభాతవార్త :



ప్రభుత్వ అధికారులకు ముందు చూపు లేకపోవడం వలన చేతికి అందివచ్చిన వరి పంటలు ఇప్పటికే 45శాతం పంటపొలాలు ఎండిపోయాయని భూగర్భజలాలు అడుగంటిపోయి వేసవిలో నీటిఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని, ఎండిపోయిన ప్రతీఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం అందించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 16వ తేదీన స్టేషన్ఘన్పూర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి స్పందించి ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ప్రకటించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్‌లు కోరారు. శనివారం జిల్లాలో ఎండిపోయిన వరిపంటలకు 50వేల నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ సిపిఎం జనగామ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా బచ్చన్నపేట మండలకేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో వేలఎకరాలలో రైతులు వరి పంటలు వేస్తే ఇప్పటికే వరిపంటకు సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. వేసవికాలం సమీపించిన ప్రభుత్వ అధికారులకు ముందుచూపు లేకపోవడం వలన నీటిఎద్దడి ఏర్పడి భూగర్భజలాలు అడుగంటిపోయి బోరు బావులు ఎండిపోయి పశువులకు సైతం పశుగ్రాసం అందక ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. బొమ్మకూరు, కన్నబోయిన గూడెం, వెల్దండ, తపస్‌పల్లి రిజర్వాయర్ల ద్వారా మండల పంట పొలాలకు నీరు అందుతుందని కానీ ఈ ఏడాది వేసవికాలం సమీపించక ముందే ఫిబ్రవరి మొదటి వారంలోనే రిజర్వాయర్లలో నీరు అడుగంటి పోవడం దీనితో కాలువలో నీరుబారక పూర్తిస్థాయిలో పంటలు ఎండిపోయే దశకు వచ్చాయన్నారు. ప్రభుత్వ అధికారులకు ముందు చూపులేక రైతుల పంటలు ఎండుపోతున్నాయి అన్నారు. ఎకరానికి రైతులు 30వేల నుండి 50వేల వరకు పెట్టుబడి కోసం అధికవడ్డీలకు అప్పులు తెచ్చి పంటలు వేస్తే పూర్తిగా పంటలు ఎండిపోయి రైతులు అప్పులపాలవుతున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తానని వాగ్దానం ఇచ్చి రెండేళ్లు అవుతున్నా నేటికి హామీ నెరవేర్చలేదన్నారు. సీఎం రెవంత్‌రెడ్డి పర్యటన లోపే ఎండిన పంటలను ప్రభుత్వ అధికారులు ఎనమరేషన్ చేసి దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులు కుంటలు నింపి మిగిలిన వరి పంటలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్‌రెడ్డి, మిన్నలాపురం ఎల్లయ్య, అన్నయబోయిన రాజు, భైరగోని బలరాం, ఇంజఎల్లయ్య, తాడెం రాములు, బుర్రి సుధాకర్, గుడికందుల బాల నరసయ్య, కర్రె రాములు, నరసింహులు, గంధమల్ల నరసింహ స్వామి, మానేపల్లి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి

**- ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి**

**- సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో**

జనగామ టౌన్, మార్చి15 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకు వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి రైతాంగాన్ని ఆదుకోవడంకోసం స్పష్టమైన ప్రకటనచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం జనగామ జిల్లాలో ఎండిన వరి, ఇతర పంటలకు నష్టపరిహారం ఎకరాకు రూ.50వేలు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని, నేడు(ఆదివారం) స్టేషన్ ఘన్పూర్‌కు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి రైతులకు భరోసా ఇవ్వాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని నెహ్రూపార్క్ వద్ద సిపిఎం జిల్లా కమిటీ రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో భూగర్భ జలాలు తగ్గడంతో రైతుల పంటలు దారుణంగా ఎండిపోయినాయని అన్నారు. యాసంగిలో నీటి వనరులు ఆధారంగానే రైతులు తక్కువ ఎకరాల్లో పంటలు వేయడం జరిగింది. వేసిన కొద్దిపాటి పంటలు కూడా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చెరువులు కుంటలు నింపకపోవడంతో రైతుల పంటలు ఎండిపోయినాయన్నారు. వర్షాకాలంలో అంతంత మాత్రంగానే రైతులు పంటలు పండించడం జరిగిందని, యాసంగిలోనైనా పంట పండుతుందని ఆశించిన రైతులకు నిరాశే మిగిలిందన్నారు. రైతులందరికీ బ్యాంకు రుణాలు మాఫీ కాకపోవడం బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం రైతు భరోసా మొత్తం రైతులకు బ్యాంకుఖాతాలో జమ కాకపోవడం పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారయంత్రాంగం నీటిపారుదల శాఖ అధికారులు జనవరి, ఫిబ్రవరి మాసాల్లో దేవాదుల కాలువల ద్వారా రిజర్వాయర్లు చెరువులు కుంటలలో నీళ్లను నింపితే ఇలాంటి దారుణ పరిస్థితిలో ఉండేవి కావని అధికారుల పాలకుల నిర్లక్ష్యమే జిల్లాలో రైతులు వేసిన పంటలు ఎండిపోతున్నాయని వివరించారు. ప్రభుత్వం స్పందించి జిల్లాలో పూర్తిస్థాయిలో ఎండిన పంటలను ఎనమరేషన్ చేయించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఇర్రి అహల్య, బోట్ల శేఖర్, బూడిద గోపి, ఎండి.అజారుద్దీన్, నాయకులు బాల్నే వెంకటమల్లయ్య, కుర్ర ఉప్పలయ్య, మహేందర్,సురేష్ నాయక్ బాలరాజ్, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిర్నిబావిలో ఉద్రిక్తత

**-పోలీసుల లాఠీ ఛార్జి**

**-పరిస్థితులను చక్కదిద్దిన డిసిపి అంకిత్‌కుమార్**

దుగ్గొండి, మార్చి 15, ప్రభాతవార్త

కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామిజాతర సందర్భంగా శనివారం దుగ్గొండి మండలం గిర్నిబావి సెంటర్‌లో బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల ప్రభబండ్ల తరలింపు విషయంలో గందరగోళం నెలకొనగా పోలీసులు గొడవను అరికట్టేందుకు పోలీసులు లాఠీ చార్జి చేశారు. గిర్నిబావి సెంటర్‌లో ప్రతి ఏడాది వివిధ రాజకీయ పార్టీలు తమ ప్రభబండ్ల ద్వారా ఎన్నికల ప్రచారం చేసుకోవడానికి ప్రభబండ్లను తరలిస్తారు. ఈ బలప్రదర్శనలో ప్రతి రాజకీయ పార్టీకి సూచనలు తెలిపినప్పటికి గిర్నిబావి సెంటర్‌లో ఉదయం నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు కాంగ్రెస్ పార్టీ, బిఆర్‌ఎస్ పార్టీ బిజెపి, సిపిఎం పార్టీ ప్రభబండ్లను తరలించి వివిధ పార్టీల బలప్రదర్శన చేస్తుండగా కార్యకర్తల మధ్య గందరగోళం నెలకొని తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. నర్సంపేట ఏసిపి కిరణ్‌కుమార్ పరిస్థితులను చక్కదిద్దేందుకు రంగంలోకి దిగి పలు సూచనలు చేశారు. కార్యకర్తలు, భారీగేట్లను తొలగించి ముందుకు వస్తుండగా పరిస్థితులను చక్కదిద్దేందుకు పోలీసులు స్వల్ప



లాఠీ చార్జి చేశారు. దీంతో బిఆర్‌ఎస్ నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, యార శ్రీనివాస్, సద్ది నర్సింహారెడ్డి, మోడెం విద్యాసాగర్‌లకు స్వల్ప గాయలయ్యాయి. పరిస్థితులు చక్కదిద్ది ప్రభబండ్లను పోలీసులు ఇచ్చిన సూచన మేరకు కొమ్మాల జాతరకు ప్రభబండ్లను తరలించారు. సంఘటన స్థలానికి వరంగల్ డీసీపీ అంకిత్‌కుమార్ పరిశీలించి ఎలాంటి ఉద్రిక్తత పరిస్థితి నెలకొనకుండా చూడాలని పోలీసులు, అధికారులకు సూచించారు. కాగా వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతరకు ప్రభబండ్లను గిర్నిబావిలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కొమ్మాల జాతర ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా జరుగుతుందన్నారు. ఈ ప్రాంత ప్రజలు కొంగు బంగారంగా భావించే జాతరకు భక్తులు ప్రభబండ్లు కట్టడం ఆనవాయితి అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, నాయకులు చెన్నూరి కిరణ్‌రెడ్డి, నర్సింగరావు, ధర్మారెడ్డి, సొదారపు బాలయ్య, రొట్టె రమేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని వివిధ గ్రామాల నుండి కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతరకు గిర్నిబావిలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రభబండ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, నాయకులు తుమ్మలపల్లి మహేందర్, ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్, మోడెం విద్యాసాగర్, పిండికుమారస్వామి, ఆరె జైపాల్‌రెడ్డి, మోహన్‌రావు, కూస రమేష్, కామిశెట్టి ప్రశాంత్, గుండెకారి రంగారావు, శంకేషి కమలాకర్, స్వామి, తోటకూరి రాజు, మోర్తాల రాజు, నల్లబెల్లి శోభన్ తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని నాచినపల్లి గ్రామం నుండి సీపీఎం నాయకులు ప్రభబండ్లతో డప్పు చప్పుళ్లతో బోనాలతో, నృత్యాలతో కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామికి ప్రభబండ్లతో వెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పుచ్చకాయల కృష్ణారెడ్డి, చల్లా నర్సింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి, మహేందర్, దొనపాటి సంజీవరెడ్డి, అక్కపెల్లి సుధాకర్, కొంగర నర్సింహస్వామి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## నర్సంపేట అయ్యప్పకి 25వ జన్మదిన వేడుకలు

నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త



శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి మూలవిరాట్ పంచలోహ స్వామి విగ్రహానికి 25వ సంవత్సరపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఆవుపాలు, నెయ్యి, చక్కరలతో తయారు చేసిన కేక్‌ను కట్ చేశారు. ఈ పూజా కార్యక్రమాలో చింతల కమలాకర్‌రెడ్డి, దొడ్డ రవీందర్, శ్రీరామ్‌ఈశ్వరయ్య, మాదారపు చంద్రశేఖర్, భూపతి లక్ష్మీనారాయణ, ఇరుకుల్ల వీరలింగం, దోమకుంట్ల సదానందం, పాలకుర్తి శ్రీనివాస్, వజినపల్లి శ్రీనివాస్, వేంశెట్టి శ్రీనివాస్; డా.మోహన్‌రావు, విమల తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

నల్లబెల్లి, మార్చి 15, ప్రభాతవార్త

గత ఆరు నెలలుగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ మధ్యాహ్న భోజన నిధులను విడుదల చేయాలని కోరుతూ ముఖ్యమంత్రికి, రేవంత్‌రెడ్డికి స్థానిక పోస్ట్ ఆఫీస్ ద్వారా వినతిపత్రాన్ని పంపించినట్లు తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించే నిర్వాహకులకు గత ఆరు



నెలలుగా ప్రభుత్వ నిధులు విడుదల చేయకపోవడంతో నిర్వాహకులు దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క మధ్యాహ్న భోజనానికి సంబంధించిన ముడి సరుకు పప్పు దినుసులు నూనె, కూరగాయలు, చికెన్ కోడిగుడ్లలాంటి ఆహార పదర్థాలు నిర్వాహకులు అప్పు చేసి పెట్టాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు. దీంతో ఆరు నెలలుగా బిల్లులు పెండింగ్లో ఉండడంతో నిర్వాహకులు తరుచూ అప్పు చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యపై స్పందించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక శ్రద్ధ వహించి పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేయాలని బట్టు సాంబయ్య కోరారు. ప్రభుత్వం ఈ నిధులను వెంటనే విడుదల చేసి అప్పుల పాలవుతున్న మధ్యాహ్న భోజన నిర్వహకులకు అన్ని విధాల ఆదుకోవడంతో పాటు ప్రతి నెల క్రమం తప్పకుండా బిల్లులు విడుదల చేయాలని కోరుతూ రిజిస్టర్ పోస్టు ద్వారా ముఖ్యమంత్రికి లేక పంపినట్లు ఆయన తెలిపారు. వీరివ ఎంట ఐలయ్య, సవంత తదితరులున్నారు.

## ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం నిలిపివేయాలి

**-తహసీల్దార్ రాజేష్**

నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త



పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డులో గల సర్వే నెంబర్ 121 ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణ పనులను ఆపివేయాలని స్థానిక తహసీల్దార్ రాజేష్ ఆదేశాలు జారీ చేశారు. శనివారం తహసీల్దార్ అట్టి స్థలాన్ని పరిశీలించి ఇది ప్రభుత్వ భూమి అయినందున ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం ఎలా చేపడుతారని ప్రశ్నించారు. ఒక పక్క ప్రభుత్వ భూమి తెలిసి కనీసం ఇంటి నిర్మాణానికి మున్సిపల్ అనుమతులు కూడా లేవని ఇట్టి భూమిలో నిర్మాణం చేపడితే కూల్చి వేస్తామని హెచ్చరించారు. 121 సర్వే నెంబర్‌లో 4 ఎకరాల స్థలం ఉందని ఇందులో 1.30 ఎకరం భూమి ఖాళీగా ఉందని తెలిపారు. అదేవిధంగా ప్రధాన రహదారి పక్కన 11 గుంటల స్థలంతో పాటు దాని వెనుక 20 గుంటల పోరంబోకు భూమి ఉందని తెలిపారు. ఇదంతా 4.06 ఎకరాల ప్రభుత్వం విస్తీర్ణం కలిగి ఉన్న ప్రభుత్వ భూమి అని ఇందులో ఎలాంటి ఆక్రమణలు జరగకుడదని అనుమతులు లేని కట్టడాలు జరుపకూడదని హెచ్చరించారు. ప్రస్తుతం ఇట్టి భూమిలో నిర్మాణం చేపట్టిన వారు నిలుపుదల చేయాలని లేకుంటే అట్టి నిర్మాణాన్ని కూల్చివేస్తానని తహసీల్దార్ తెలిపారు.



## అభ్యాసన సామార్థ్యాలను పెంచడానికి ఈ టెక్నాలజీ చాలా అవసరం

నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త



పిల్లల అభ్యాసన సామార్థ్యాలను పెంచడానికి ఈ టెక్నాలజీ చాలా ఉపయోగపడుతుందని మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య అన్నారు. మండలంలోని మహేశ్వరం గ్రామంలో జడ్పిహెచ్‌ఎస్ మహేశ్వరం పాఠశాలలో మూడవ, నాల్గవ, ఐదవ తరగతిలలో వెనుకబడిన విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్(ఏఐ), ఏఎక్స్ఎల్ టెక్నాలజీతో కంప్యూటర్స్ ల్యాబ్ మండల విద్యాశాఖాధికారి కొర్ర సారయ్య ప్రారంభించారు. కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్నెపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం మాధురి, మహేశ్వరం ఉన్నత పాఠశాల హెచ్ఎం స్వరూప, పిఎస్ హెచ్ఎం సరితాబాయ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు భవాని, సౌజన్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సఖి సెంటర్ సేవలపై మహిళలకు అవగాహన

నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త

మండలంలోని సర్వాపురం, నర్సంపేట స్లమ్ లెవల్ ఫెడరేషన్ సమావేశాన్ని సఖి సెంటర్ వరంగల్ వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సఖి సెంటర్ కేస్ వర్కర్లు స్వప్న, తిరుమలలు మాట్లాడుతూ సఖి కేంద్రం మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్దుల శాఖ సర్వోదయ సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తుందన్నారు. సఖి సేవలు 24గంటలు అందుబాటులో ఉంటాయని అత్యవసర పరిస్థితిలో మహిళా హెల్ప్‌లైన్ 181కు కాల్ చేసి రెస్క్యూ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిలు, గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

# అంకిత భావంతో పనిచేయాలి

భూపాలపల్లి, మార్చి 15, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని జి యం కార్యాలయంలో సింగరేణి సంస్థలో నూతనముగా చేరిన 26 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం జి యం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ – అంకిత భావంతో పనిచేయాలని కోరారు. సంస్థలో చేరుతున్న మీరందరూ క్రమశిక్షణతో పనిచేయాలని కోరడం జరిగింది. సంస్థలో యువ శక్తి పెరుగుతుందని రక్షణ తో కూడిన ఉత్పత్తికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. సంస్థలో చేరిన మొదటి రోజే ఒక నిర్దేశితమైన లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధనకై పట్టుదలతో కృషి చేయాలని అన్నారు.



కష్టపడితేనే సుఖపడగలమని తెలియజేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలో ఉద్యోగం పొందడం అదృష్టంగా భావించి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అలాగే చెడు వ్యసనలకు దూరముగా ఉంటూ కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించాలని అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మీ యొక్క తల్లి తండ్రుల త్యాగాలను వృధా కానివ్వకుండా క్రమశిక్షణతో ఒకే ఒక కుటుంబం ఒకే లక్ష్యం ఒకే గమ్యం అనే నినాదంతో సీనియర్ ఉద్యోగులతో కలిసిమెలిసి పనిని నేర్చుకుంటూ రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి పాటుపడాలని కోరారు. అలాగే విధ్యావంతులైన మీరు మీ పనితనాన్ని కనబరుచుతూ నాగాలు వద్దు డ్యూటీయే ముద్దు అనే నినాదాన్ని మదిలో పెట్టుకొని గైర్హాజర్లకు దూరంగా ఉంటూ ఎన్నో ఉన్నత పదవులకోసం శ్రమించాలని జి యం కోరారు. ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి, డివైపిఎం గుండు రాజు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, ఏఐటియుసి నాయకులు రామ్ చందర్, మరియు ఐ ఎన్ టి యు సి నాయకులు బొద్దు అశోక్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

చిట్యాల, మార్చి 15 ప్రభాతవార్త :



మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్ కు చెందిన మోత్కూరి కుమారస్వామి ఇటీవల ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. ఈ మేరకు శనివారం శ్రీ లక్ష్మీ నరసింహ అసోసియేషన్ డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం రూ.15వేలను ఆర్థిక సాయంను అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఈర్ల సహోదర్, ప్రధానకార్యదర్శి జెట్టి రమేష్, కార్యవర్గ సభ్యులు జంబుల రాజు, అన్న రాజు, కన్నవేణి రాయకొమురు, చిక్కుల నరేష్, పర్లపెల్లి రాజ్ కుమార్, బోద నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టంతో కష్టపడి విజయం సాధించాలి

### రిటైర్డ్ యోగా గురువు రాఘవులు

రేగొండ, మార్చి 15 ప్రభాతవార్త :



విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి విజయం సాధించాలని రిటైర్డ్ యోగా గురువు రాఘవులు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు రిటైర్డ్ యోగా గురువు రాఘవులు పరీక్ష సామాగ్రి, సర్టిఫికెట్ ఫైల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రాఘవులు మాట్లాడారు. విద్యార్థులు తమ జీవితం పట్ల కలలు కనలని అన్నారు. ఆ కలలను సాకారం చేసుకునే దిశగా శ్రమించాలని, అప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. పదవ తరగతి పరీక్షలను ఎలాంటి భయం లేకుండా బాగా రాయాలని సూచించారు. పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించబోయే విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి మాట్లాడుతూ రాఘవులు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాలుగా ప్రోత్సాహకాలను అందిస్తున్నారని అన్నారు. పాఠశాల తరఫున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు దేవేందర్, సంధ్యారాణి, శ్యాంసుందర్ రెడ్డి, రాధాకృష్ణ ,సాంబశివుడు, రంజాన్, సాంబయ్య, సునీత, విజిత, శారద, జ్యోతి, గీత, కోటి, హరిత, భాను, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల ద్వారా మాత శిశు సంరక్షణ

రేగొండ, మార్చి 15 ప్రభాతవార్త :



అంగన్వాడి కేంద్రాల ద్వారా గ్రామాల్లో క్షేత్రస్థాయిలో మాత శిశు సంరక్షణ చేపట్టడం జరుగుతుందని ఐసిడిఎస్ జగ్గయ్యపేట సెక్టార్ సూపర్వైజర్ రమాదేవి అన్నారు. గోరుకొత్తపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ రుద్రారపు ప్రియాంక ఆధ్వర్యంలో గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా పూర్వ ప్రాథమిక విద్య అందించడంతో పాటు గర్భిణీ బాలింతలకు, మూడు సంవత్సరాలలోపు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడి ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకునే మహిళలు చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, గ్రామంలోని ప్రతి లబ్ధిదారులు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అంగన్వాడి ఆయా స్వప్న, గ్రామస్తులు రజిత, శిరీష, వర్షిత, శ్రావ్య, స్వప్న కిశోర బాలికలు ప్రియాంక,బేబీ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణను సద్వినియం చేసుకోవాలి

భూపాలపల్లి, మార్చి 15, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినటువంటి ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్ 2020) గాను ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ కోసం అగు ఖర్చులో 25!! రాయితీతో క్రమబద్ధీకరించుట కొరకు ప్రభుత్వం ప్రజలకు అవకాశం కల్పించినది. ఇందులో భాగంగానే త్వరితగతిన క్రమబద్ధీకరణ పూర్తిస్థాయిలో చేసి ఫైనల్ ప్రొసీడింగ్ కాపీని వెనువెంటనే దరఖాస్తుదారునికి ఇవ్వడం జరుగుతుంది. అందులో భాగంగానే శనివారం మున్సిపల్ కార్యాలయంలో క్రమబద్ధీకరణ కోసం అప్లికేషన్ చేసినటువంటి దరఖాస్తుదారునికి మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ మరియు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పి సునీల్ కుమార్ వారికి ఫైనల్ ప్రొసీడింగ్ అందజేశారు. ఇదేవిధంగా పట్టణ ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని త్వరితగతిన ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

### బిజెపి మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు

గణపురం మార్చి 15 ప్రభాతవార్త



రూపాయి కడితే 46 పైసలు మాత్రమే కేంద్రం తిరిగి ఇస్తుందని గతంలో చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ రోజు అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా నిధులు ఇస్తుందో అందరికీ అర్థమయ్యేలా చెప్పడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గణపురం మండల బిజెపి అధ్యక్షుడు ఊర నవీన్ రావ్ శనివారం కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిధుల కేటాయింపు పై అసెంబ్లీలో మాట్లాడడం హర్షించదగ్గ విషయమని నవీన్ రావు అన్నారు. ప్రపంచ బ్యాంకు నుండి హెల్త్ ఇన్స్టిట్యూట్ కోసం సహకరించిందని ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఆన్ ది రికార్డు చెప్పి తెలంగాణా రాష్ట్ర అభివృద్ధి కి కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారని అన్నారు.

## కోట గుళ్ళు దేవాలయంలో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ గౌడ్ పూజలు

గణపురం మార్చి 15 ప్రభాతవార్త



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శనివారం భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, శ్రీ భవాని సహిత గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సీఐ నరేష్ కుమార్ గౌడ్ ను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## ప్రతి సోమవారం ఇక్కడే ప్రజావాణి

### తాహ సిల్దార్ హేమ

చిట్యాల, మార్చి 15 ప్రభాతవార్త :



ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాలను మండల కేంద్రంలోని తాహ సి ల్దార్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని తాహ సి ల్దార్ హేమ తెలిపారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇచ్చిన ఆదేశాల మేరకు ఇక నుండి తాసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యాలయంలో అన్ని శాఖల అధికారు లు అందుబాటులో ఉంటారని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి హాజరై వినతి పత్రాలను ఆయా శాఖల అధికారులకు అందించాలని తహసిల్దార్ హేమ తెలిపారు. జిల్లా కేంద్రాలకు వినతుల కోసం వెళ్ళరాదని సూచించారు.

## ఘనంగా కాన్షీరామ్ జయంతి వేడుకలు

భూపాలపల్లి, మార్చి 15, ప్రభాతవార్త



ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహారాజ్ ఆదేశాలనుసారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యం లో కాన్షిరాం 91 వ జయంతి మరియు ధర్మ సమాజ్ పార్టీ 2 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు అంబేద్కర్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కండే రవి,మంద రమేష్,జిల్లా నాయకులు బొజ్జపల్లి మహర్షి, కన్వీనర్ బోయిని జగన్ మహారాజ్, దీకీగ జిల్లా కన్వీనర్ దూడపాక శ్రీకృష్ణ , కాటారం మండల అధ్యక్షులు కొర్లాల శ్యామ్, ఘనపూర్ మండల కన్వీనర్ కుర్రి స్వామి, మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు దూడపాక రాజు , మహాముత్తారం మండల అధ్యక్షులు నరసింహ, భూపాలపల్లి మండల నాయకులు బండారి దశరతం, వివిధ మండలాల నాయకులు బండారి కుమార్, పంగ మహేష్ పాల్గొన్నారు.

## కనకయ్య మృతి తీరని లోటు.

చిట్యాల, మార్చి 15 ప్రభాతవార్త :



బిజెపి సీనియర్ నాయకుడు బుర్ర కనకయ్య మృతి పార్టీకి తీరని లోటనీ బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిశిధర్ రెడ్డి, పార్లమెంటరీ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు లు అన్నారు. ఈ మేరకు శనివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కనకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనసంఘ్ నుండి భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం వరకు పార్టీకి ఆయన ఎ నలేని సేవలు చేశారని గుర్తు చేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# మరిపెడను కుష్టువ్యాది రహిత మండలంగా తీర్చిదిద్దాలి

## -డాక్టర్ గుగులోతు రవి



మరిపెడ,మార్చి15,ప్రభాతవార్త: మరిపెడ మండలాన్ని కుష్టువ్యాది రహిత మండలంగా తీర్చిదిద్దుటకు వైద్య సిబ్బందికి ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించినప్పుడే సాద్యమవుతుందని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. శనివారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కుష్టువ్యాది మైక్రో బాక్టీరియం లెప్రే అనే బాక్టీరియా వలన వచ్చే అతి సామాన్యమైన వ్యాది అన్నారు. ఇది ముఖ్యంగా చర్మానికి, నరాలకు సొకుతుందని వ్యాది మచ్చలు ఎరుపు లేదా రాగి రంగు కలిగి ఉంటాయని మచ్చలపై స్పర్శ, నొప్పి ఉండదన్నారు. దేహంలో ఏ ప్రదేశంలోనైనా రావోచ్చన్నారు. కుష్టువ్యాది నెమ్మదిగా పెరిగి వ్యాది లక్షణాలు బహిర్గతం కావడానికి సగటున 3నుండి 5సంవత్సరాల వరకు పడుతుందన్నారు. ఇది వంశ పారంపర్య వ్యాది కాదని, ఎవరికైనా రావోచ్చన్నారు. యం.డి.టితో 6నెలల నుండి 12నెలల్లో పూర్తిగా నయం అవుతుందని, ప్రారంభ దశలో గుర్తించి యం.డి.టి అందిస్తే అంగవైకల్యానికి దారితీయదన్నారు. కుష్టు వ్యాది గ్రస్థులు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, సూపర్‌వైజర్ కృష్ణ, సుదర్శన్, లక్ష్మికుమారి, పద్మ, పల్లెదవాఖాన సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# వరి ధాన్యానికి బోనస్‌ను వెంటనే చెల్లించాలి

## -ఏఐకేఎంఎస్ నేత నందగిరి వెంకటేశ్వర్లు




బయ్యారం,మార్చి15,ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి ఇచ్చిన హామిలను వెంటనే అమలు చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రానిన అందజేశారు. అనంతరం సంఘం మండల ప్రధాన కార్యదర్శి తోకల వెంకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతన్నలు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పుల ఊబిలో కూరుకపోతూ ఆత్మహత్యల పాలవుతున్నా ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయన్నారు. ఎన్నికల ముందు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన వాగ్దానాలు గెలిచాక అవి అందని ద్రాక్షలాగే మిగిలిపోయాయన్నారు. ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టిన రెండు లక్షల రుణమాఫి, రైతుభరోసా, వరిధాన్యానికి క్వింటాల్‌కు రూ.500బోనస్, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు తదితర హామిలను అమలు చేయాలన్నారు. అదేవిధంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ గ్యారెంటీ చట్టాన్ని అమలు చేసి రైతంగాన్ని అన్నివిదాలు ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు రామగిరి బిక్షం, రామచంద్రుల మురలి, రామకృష్ణ, వీరబోయిన ఐలయ్య, యుగందర్, బుచ్చయ్య, కొత్తరామదాసు, వల్లాల బిక్షం, నందగిరి సత్యం, ఇస్లావత్ రాము, గుగులోతు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐకెఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి



మహబూబాబాద్ టౌన్,మార్చి15,ప్రభాతవార్త: అఖిల భారత రైతుకూలీ సంఘం 3వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు సనప పొమ్మన్న అన్నారు. శనివారం సంబందిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుండి 23వరకు మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలన్నారు. దేశంలో బిజెపి మోడీ సర్కార్ నిరంకుశ వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకొచ్చిందన్నారు. ఈ నల్లచట్టాలు రైతుల మెడపై వెలాడే కత్తిలాంటివన్నారు. వ్యవసాయ నల్ల చట్టాల కుట్ర ద్వారా బహుళజాతి కంపెనీలకు అదాని, అంబానీ లాంటి వారికి వ్యవసాయాన్ని కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కుట్రలను రైతాంగం తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. నీళ్ల లేక పంటపొలాలు ఎండిపోతున్నాయని తక్షణమే నీరు అందించి పంటలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, కె.భాస్కర్‌రెడ్డి, పాపారావు, మల్లయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంతర జిల్లా నేరస్తుడి అరెస్ట్

## నిందితుడు రాజు నుండి 108 గ్రాముల బంగారం స్వాధీనం

## డీఎస్పీ తిరుపతిరావు




మహబూబాబాద్ బ్యూరో,మార్చి 15, ప్రభాతవార్త: జిల్లాలో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా నేరస్తుడు పున్నేం రాజు ను అరెస్ట్ చేసినట్లు మహబూబాబాద్ డిఎస్పి ఎన్.తిరుపతి రావు తెలిపారు. పోలీస్ స్టేషన్ లో వివరాలు వెల్లడిస్తూ శనివారం మధ్యాహ్నం 01 గంట సమయం లో సిసిఎస్ ఇన్స్పెక్టర్ హతిరం, వారి సిబ్బంది, ఎస్సై గోపి, కురవి ఎస్సై గంద్రాతి సతీష్ లు కురవి ఏరియా లో పెట్రోలింగ్ చేయుచుండగా కురవి బస్టాండ్ దగ్గర ఒక వ్యక్తి అనుమానస్పదం గా కనిపించి అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా అతను పగటి పూట ఇళ్లలో దొంగతనాలు చేయు వ్యక్తి పున్నేం రాజు తండ్రి ముత్తయ్య, మాదారం గ్రామం, కారేపల్లి మండలం అని తెలిసి విచారించగ అతను జులై, 2024 సంవత్సర నుండి మార్చ్, 2025 వరకు 11 చోరీలకు పాల్పడ్డట్లు ఒప్పుకున్నాడన్నారు. అతని నుండి 108 గ్రాముల బంగారం జప్తు చేయడమైంది. అంతర జిల్లా దొంగ ని పట్టుకొని ఇన్ని6వ కేసు లను చెందించిన దిదిళీ ఇన్స్పెక్టర్ హతిరం, రూరల్ సీఐ సర్వయ్య ఎస్సై తాహెర్ బాబా, ఎస్సై గంద్రాతి సతీష్, ఎస్సై గోపి, దిదిళీ సిబ్బందిని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాధ్ కేకన్, డి ఎస్పీ తిరుపతి రావు అభినంధించి వారికీ రివార్డ్స్ అందచేశారు.

# అల్లి శ్రీనివాస్‌రెడ్డి సంస్మరణ సభను జయప్రదం చేయాలి



మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి15,ప్రభాతవార్త: సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అల్లి శ్రీనివాస్‌రెడ్డి సంస్మరణ సభ నేడు స్థానిక ఆర్తి గార్డెన్‌లో నిర్వహిస్తున్నందున అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య పిలుపునిచ్చారు. శనివారం పార్టీ కార్యాలయంలో బానోత్ సీతారాంనాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అల్లి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నత కుటుంబంలో జన్మించినా సిపిఎం పార్టీ ఎర్రజెండా పట్టి పేద బడుగు బలహీన వర్గాల కోసం తన వంతు కృషిచేశారన్నారు. పలు భూపోరాటాల్లో పాల్గొని పేదలకు ఇంటి స్థలాలు ఇప్పించడంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఈ సంస్మరణ సభలో పార్టీ కేంద్రకమిటీ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, సీనియర్ నాయకులు రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్‌లు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మెట రాజమౌళి, రావుల రాజు, చీపిరి యాకన్న, హేమానాయక్, నక్క సైదులు, బానోత్ వెంకన్న, ఎం.డి రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

# రైతుల పంటలకు సాగునీరు అందించాలి

## -జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి



మహబూబాబాద్ బ్యూరో,మార్చి15,ప్రభాతవార్త: రైతులు సాగుచేస్తున్న పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించాలని మహబూబాబాద్ జిల్లా అధనపు కలెక్టర్(రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి సరఫరాకు సంబందించి ప్రణాళిక ప్రకారం ప్రత్యేక శ్రద్ధ వహించి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని కెనాల్స్, బోర్‌వెల్స్, ఇతర సాగునీటి వనరులను సంరక్షించాలని, సాగునీటి సరఫరాలో రైతుల మద్య కొన్నిచోట్ల ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయని అలాంటి సంఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో సాగునీరుకు ఎలాంటి ఇబ్బందులు లేవని రానున్న రోజుల్లో కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక బృందాలు నిత్యం అందుబాటులో ఉంటూ వాటర్‌సోర్సెస్‌లను పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, ఇరిగేషన్ ఎస్.ఈ స్వర్గం నర్సింహరావు, ఇరిగేషన్ వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వీఆర్వో కృష్ణయ్యకు ఘన నివాళులు



మరిపెడ,మార్చి15,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపూడి గ్రామానికి చెందిన సుంకు కృష్ణయ్య మహబూబాబాద్‌లో వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్నారు. అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఖమ్మం నుండి హైద్రాబాద్‌కు చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మరణించారు. పలువురు కమీషనర్ రవీందర్, వీఆర్వోలు మండలంలోని గుండెపూడి గ్రామంలో ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మున్సిపల్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగు రమేష్, టిపిఎస్ ప్రవీణ్, సుధాకర్, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, ఆరెల్లి శ్రీనివాస్, లింగాల విజయ్, ఆరెపు మమ్ముట్టి, లత, శివరావు, రామస్వామి, లక్ష్మి, కృపావతి, స్వరూప, తప్పెట్ల శ్రీకాంత్, పుష్పరాజ్, మధుసూదన్, యుగందర్, శ్రీనివాస్, ప్రియాంక, విఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ యాకుబ్, ఆర్.ఐ కృష్ణప్రసాద్, కొత్తగూడెం తహశీల్దారు పాల్గొన్నారు.

# దేశ రాజకీయాలను మలుపుతిప్పిన నేత కాన్షిరాం



మరిపెడ,మార్చి15,ప్రభాతవార్త: భారతదేశ రాజకీయాలను మలుపుతిప్పిన నేత మాన్యవర్ కాన్షిరాం అని బహుజన సమాజ్‌వాది పార్టీ మండల సెక్రటరీ గుగులోతు మోహన్ కొనియాడారు. శనివారం పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ పార్వతిరమేష్‌నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కాన్షిరాం జయంతి వేడుకల్లో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ఉన్న బిసిల కోసం నాడు అంబేద్కర్ కమిషన్ కోసం పట్టపడితే కాకా కాలేర్కార్ కమిషన్‌ను వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు రిజర్వేషన్‌లు ఇవ్వకుండా ఉన్న సమయంలో బిసిలను ఏకం చేసి ఒక్కతాటిపైకి తెచ్చిన నాయకుడు కాన్షిరాం అన్నారు. దేశంలో బిసిలకు శత్రువులు ఎవరో, మిత్రులు ఎవరో తెలుసుకోలేని మొద్దునిద్రలో బిసిలు ఉన్నారన్నారు. త్వరలో మండలంలో రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్‌తో శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోదు దేవేందర్, జినక ఉపేందర్, కత్తుల శ్రీను, కార్తీక్, శ్రీకాంత్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సాగిన శ్రీలక్ష్మీనర్సింహస్వామి జాతర

చెన్నారావుపేట, మార్చి 15, ప్రభాతవార్త

భక్తులు భారీగా తరలిరావడంతో మండలంలో శ్రీలక్ష్మినర్సింహస్వామి జాతర కన్నుల పండుగగా జరిగాయి. ప్రతి యేటా హోలి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని కోనాపురం, పదహారుచింతల్‌తండా గ్రామశివారు నక్కలగుట్టతండాలో జాతరలు కొనసాగుతాయని కాగా కోనాపురంలో గురువారం రాత్రి నుండి శనివారం దాక భక్తుల సందడి నెలకొంది. వివిధ గ్రామాల నుండి భక్తులు తరళివచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఉప్పరపల్లి, కోనాపురం, కాల్‌నాయక్‌తండా, లింగాపురం తదితర గ్రామాల నుండి ప్రభబండ్లు తరళివచ్చాయి. కోరిన కోర్కెలు తీర్చి పిల్లా పాపలతో పాడిపంటలతో చల్లంగా ఉండాలంటూ వారిని భగవంతున్ని వేడుకున్నారు. అలాగే నక్కలగుట్టతండాలో సైతం జాతర సందడిగా సాగింది. చెన్నారావుపేట, గూడూరు మండలాల భక్తులు జాతరకు తరళివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

**-కోనాపురంలో ఎంపి, ఎమ్మెల్యే...**

మండలంలోని ప్రతిష్టాత్మకమైన కోనాపురం లక్ష్మినర్సింహస్వామి జాతర వైభవంగా కొనసాగగా మహబూబాబాద్ ఎంపి పోరిక బలరామ్‌నాయక్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలు గ్రామానికి చేరకున్నారు. కార్యకర్తలు, నాయకులు ఏర్పాటు చేసిన పార్టీ



ప్రభబండ్ల వద్ద కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. కాగా ఎంపి, ఎమ్మెల్యే వస్తున్నారనే విషయం తెలుసుకున్న నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరళివచ్చారు. వీరితో పాటే స్థానిక, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు సైతం జాతరకు వచ్చి మొక్కలు చెల్లించుకున్నారు.

**-కోనాపురంలో భారీగా ట్రాఫిక్‌జామ్...**

కాగా కోనాపురం గ్రామంలో వాహనాల రద్ది ఎక్కువగ ఉండటంతో ట్రాఫిక్‌జామ్ అయింది. కాగా గీసుగొండ మండలం కొమ్మాల లక్ష్మినర్సింహస్వామి జాతరకు పెద్ద ఎత్తున ప్రభబండ్లు భక్తులు రావడంతో నర్సంపేట వరంగల్ ప్రధాన రహదారి కిక్కిరిసి పోయింది. గిర్నిబావి వద్ద రాజకీయ ప్రభబండ్ల ప్రదర్శనతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పోలీసు యంత్రాంగం, అధికారులు, వరంగల్ మార్గంలో వెళ్లే ఆర్టీసి బస్సులు, ఇతర వాహనాలను నర్సంపేట నుండి చెన్నారావుపేట, కోనాపురం, ఉప్పరపల్లి, మొండ్రాయి మచ్చాపురం మీదుగా వరంగల్‌కు దారి మళ్లించారు. దీంతో కోనాపురంలో సైతం జాతర కొనసాగడంతో ప్రభబండ్లతో పాటు వాహనాల రద్దీఓ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడ్డాయి. ఎస్ఐ రాజేష్‌రెడ్డి పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకున్నారు. కాగా రెండు జాతర్లలో ఎలాంటి ఘటనలు



కలగకుండా వారు తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు.

## తొర్రూరు వార్త

## ప్యాడులు,పెన్నుల పంపిణీ అభినందనీయం

నెల్లికుదురు,మార్చి 15, ప్రభాతవార్త



విద్యార్దులకు పరీక్షల సమయాన పరీక్ష ప్యాడులు,పెన్నులు పంపిణీ చేయడం అభినందనీయమని స్థానిక ఎంఈఓ రాందాసు అన్నారు.శనివారం మండలంలోని జడ్పిఎచ్ఎస్ మునిగలవీడు,ఆలేరు పాఠశాలల్లో విద్యార్దులకు ముఖ్య అతిధులుగా విచ్చేసి వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ,మహాబాద్ బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడి,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర‌గౌడ్,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,మాజీ ఎంపిటీసి కోరే శ్రీనివాస్,సుధాకర్‌నాయక్,పెరుమాండ్ల జగన్,మాజీ ఉప సర్పంచ్ ప్రవీణ్,కార్తీక్,నరసింహానాయక్, మంద రవి మునిగలవీడులో ఇసంపల్లి వెంకట్,మాజీ సర్పంచ్ పట్నశెట్టి నాగరాజు,సీనియర్ నాయకులు ఇసంపల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులపై దృష్టి సారించాలి



చెన్నారావుపేట, మార్చి 15, ప్రభాతవార్త

పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు చదువులపైనే దృష్టి సారించాలని మండల స్పెషల్ ఆఫీసర్ డా.బాలకృష్ణ అన్నారు. స్పూర్తి కార్యక్రమంలో భాగంగా మండలంలోని అమీనాబాద్ మోడల్ పాఠశాల, కళాశాలల్లో ప్రిన్సిపాల్ సీహెచ్ జ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. ఎలాంటి సందేహాలు, అనుమానాలు ఉన్నా నివృతి చేసుకోవాలన్నారు. అలాగే విద్యార్థులు పోటీతత్వాన్ని కలిగి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట పొలాలకు నీళ్ళు విడుదల చేయాలి

తొర్రూర్ :ప్రభాతవార్త





తొర్రూరు మండలం మడిపల్లి ఆకేరు వాగు బ్రిడ్జి పైన ధర్నా చేస్తున్న కార్యాక్రమానికి కా,,అశోద యాకూబ్ ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు అధ్యక్షతన జరిగింది. మడిపల్లి, సోమారంకుంట, రామన్నగూడెం,గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల రైతుల పంట పొలాలకు నీళ్ల లేక పంటలు పూర్తిగా ఎండి పోతున్నాయి. దీంతో రైతులు ధర్నా,ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా రైతులను ఉద్దేశించి సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కమిటీ కార్యదర్శి కా,,ఆలకుంట్ల సాయన్న మాట్లాడుతూ వరి పంట ఎండిపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసారు.ఆదుకోనియెడల రైతులు ఆందోళనకు దిగవలసిన అవసరం ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం అధికారులు స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. పాశం యాకయ్య, నలమాస సంపత్,చీరబోయిన వెంకట నారాయణ,కాసమల్ల వెంకటయ్య,బొంతు దేవరాజ్,దేవరాజ్ సురేష్,బానోత్ వెంకన్న,చీకటి సంపత్,సూర ఎలెందర్,మల్లెల సోమయ్య తదితరులు పాల్గొన్నారు

## కొమ్మాల జాతర నిర్వాహణలో ప్రభుత్వం విఫలం

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

దుగ్గొండి, మార్చి 15, ప్రభాతవార్త

కొమ్మాల జాతర నిర్వాహణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శనివారం బిఆర్ఎస్ నాయకులను పోలీసులు లాఠీ చార్జికి నిరసనగా అర్ధనగ్న ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులను నెత్తిన పెట్టుకొని మోస్తున్నారన్నారు. పోలీసులు ఏకపక్షాన వైఖరిని కండిస్తున్నామన్నారు. లాఠీ చార్జి చేసిన పోలీసులు, అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. పోలీసులు నిర్ణయించిన ప్రకారమే 11గంటలకు బిఆర్ఎస్ ప్రభబండ్లను పంపిస్తున్నామని మాట తప్పారన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలు ఓపికతో చూసిన లాఠీ చార్జి చేయడం హేయమైన చర్య అన్నారు. వేలాది మంది భక్తులు ఎదురుచూస్తుంటే కాంగ్రెస్ ప్రభబండ్లకు వత్తాసు పలుకుతూ తస్సారం చేస్తుంటే ప్రశ్నించిన బిఆర్ఎస్ నాయకులపై లాఠీ చార్జి చేయడం సరికాదన్నారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే బిఆర్ఎస్ ఒప్పుకున్న ఆలస్యమైన ఓపికతో వ్యవహరించిన కార్యకర్తలపై దాడులు చేయడం పోలీసుల ఏకపక్ష వైఖరికి నిదర్శనమన్నారు. భక్తులపై లాఠీలతో పోలీసులు అధునాతన ఆయుదాలతో వేదించడం సరికాదన్నారు. మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, తోటకూరి రాజు, మోడెం విద్యాసాగర్, ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్, నగనబోయిన తిరుపతియాదవ్, యార శ్రీనివాస్, రాజు, ఆరె జైపాల్‌రెడ్డి, గుండెకారి రంగారావు, పిండి కుమారస్వామి, దొనపాటి జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక కూపన్లు అందచేయాలి : సిపిఎం

నెల్లికుదురు,మార్చి 15, ప్రభాతవార్త



ఇల్లు కట్టుకునే వారికి ఇసుక కూపన్లు అందచేయాలని,ఇసుకపై నిషేదాన్ని ఎత్తివేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి,స్దానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కోడిచింతల రాజుకు వినతిపత్రం అందచేశారు.అనంతరం సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు మాట్లాడుతూ....ఇసుకను ప్రభుత్వం నియంత్రించడం వలన పేదలు కట్టుకునే ఇండ్లకు ఇసుక దొరకకుండా పోతుందన్నారు.ఇసుక లభించకపోవడంతో భవన నిర్మాణ రంగంలోని కూలీలకు కూలి దొరుకగా వీదినపడే ప్రమాధం ఉందని,ఓ వైపు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తునే,ఇండ్లకు ఇసుక లభించకుండా నిషేదించడం మంచి విధానం కాదన్నారు.అధికారులు ఇందిరమ్మ ఇండ్లను కట్టుకునే ఇండ్లను పరిశీలించి ఇసుక కూపన్లు మంజూరి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్,తోట నర్సయ్య,బాణాల యాకయ్య,ఎ్ల్లయ్య, మంగ్యా, మారెపాక వెంకన్న,భూక్య బిక్షపతి,తోట యాకన్న,గణపురం ఎల్లయ్య,బత్తిని వెంకన్న,లక్యా,సక్రు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటకు మద్దతు ధర ప్రకటించాలి

చెన్నారావుపేట, మార్చి 15, ప్రభాతవార్త

యాసంగిలో రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటకు రాష్ట్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర రూ. 3వేలు ప్రకటించాలని సిపిఎం మండల నాయకులు జన్ను రమేష్ అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఆరుగాలం పంట సాగు చేసిన రైతులు దళారుల చేతిలో మోసపోతున్నారన్నారు. దీనిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మద్దతు ధర ప్రకలించి వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.

## రైతులు పకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

*కొత్తగూడ మార్చి 15 ప్రభాతవార్త*

రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ.. సేంద్రియ విధానంలో సాగు చేసి పంటలు పండించాలని వరంగల్ ప్రాంతీయ పరిశోదన స్థానం, సహ పరిశోదన సంచాలకులు డాక్టర్ ఆర్. ఉమరెడ్డి రైతులకు సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం, మల్యాల, మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో గిరిజన ఉప ప్రణాళిక పథకం కింద రైతు సదస్సును మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రైతుసంస్తు ను ముఖ్యంగా ఖిప్రకృతి వ్యవసాయం ఖిను ప్రొత్సహించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో నిర్వహించడం జరిగిందన్నారు. రైతులు వారు చేసే వ్యవసాయంలో కొంత భాగమైన ప్రకృతి మరియు సెంద్రీయ విధానంలో సాగు చేసి మానవ ఆరోగ్యాన్ని, నేల ఆరోగ్యాన్ని కాపాడి, భూమి సారవంతం పెంచుకొని పర్యావరణాన్ని, సహజవనురులను మెరుగు పరుచుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయంను ఆచరిస్తున్న 25 నుండి 30 సంవత్సరాల అనుభవం ఉన్నా రైతులు ఖమ్మం జిల్లా కు చెందిన రమేష్ (షీక్ రహీం), మహబూబాద్ జిల్లా తొర్రూర్ కు చెందిన అశోక్, వారి అనుభవాలను, వివిద పద్ధతులను రైతులతో పంచుకోవడం జరిగిందన్నారు. అనంతరం గొర్రెలు, మేకల పెంపకం పైన శిక్షణ పొందిన 12 మంది రైతులకు మెక పిల్లలను మరియు రైతులకు దేశీ ఆవులను కెవికె తరుపు న గిరిజన ఉప ప్రణాళిక పథకం క్రింద ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె సమన్వయకర్త, కె. ఎస్. మాలతి, ఉద్యాన శాస్త్ర వేత్త జె.ఇ.రాంబాబు, వ్యవసాయశాఖ సహ సంబాలకులు ఎ. శ్రీనివాస్ రావు, సీవసాయి, ఓ. రాజు, ఉద్యానవన అదికారి శాంతి ప్రియదర్శిని, పశువైద్యాధికారి శ్రీకాంత్, జ. విస్తరణ పధికారులు సి. హెచ్. రాజు, మునిప్రసాద్, వినోద్, ఆవింద్ 129 మంది రైతులు దొరవారివెంపల్లి ఈశ్వర గుండెం గ్రామాల నుండి పాల్గోన్నారు.

## ఈ స్వయం ఉపాధి ఏ మేరకు సహకరిస్తోందో ?

### నిరుద్యోగ భృతి ఊసేలేదు

### బీఆర్ఎస్ కు ఇచ్చిన దరఖాస్తులు సమర్పయామి

*(ప్రభాత వార్త పరకాల)*

ప్రభుత్వం ప్రకటించిన స్వయం ఉపాధి పథకం నిరుద్యోగుల పాలిట ఏ మేరకు సహకరిస్తుందో అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం కాలం నుంచి నిరుద్యోగులు భృతి కోసం నిరీక్షి ంచి అలసిపోయారని వాపోతున్నారు. అలాగే 57 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పింఛన్ అందిస్తామని ఆశలు రేపింది. పరిపాలన కాలం అంతమయ్యే దాకా ఆ మాట ఊసెత్తిన దాఖలాలు లేదు. గంపెడాశతో వయో పరిమితి దాటిన వారెందరో ఒక్కొక్కరూ మూడేసి సెట్ల చొప్పున దరఖాస్తులు చేసుకోవాలని నిర్దేశించింది. దానికి కులం, నివాసం, ఆదాయం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలని ఆదేశించారు. అదంతా సర్టిఫికెట్ల ద్వారా ప్రభుత్వ ఖజానా నింపుకోవడానికే నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు యువతను ఆదుకోవడానికి స్వయం ఉపాధి పథకాన్ని ప్రకటించింది. పథకాలన్నీ హర్షనీయమే. అయితే అమలు మాత్రమే శూన్యంగా మిగుల్చుతోందని పలువురు నిస్సహాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రకటించిన స్వయం ఉపాధి పథకం ముందుగా వయో పరిమితి దాటని అర్హులైన నిరుద్యోగులకు అందిస్తే అభినందనీయమే. ఈ నెల 15 పూర్తి వివరాలతో కూడిన నోటిఫికేషన్ వస్తుందని ఉప ముఖ్యమంత్రి ప్రకటించడం గమనార్హం. అప్పటి నుంచే దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. ఒక్కొక్కరికి స్వయం ఉపాధి పథకం క్రింద రూ.3 లక్షలు అందిస్తామన్నారు. ఎంపిక చేసిన వారికి జూన్ 2న మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. కాగా బీఆర్ఎస్ ప్రభుత్వంలా నిరుద్యోగులను మోసగిస్తే కాంగ్రెస్ ప్రభిత్వానికి చరమగీతం పాడాల్సి వస్తుందని నిస్సహాయ, నిరుద్యోగ కుటుంబాలు హెచ్చరిస్తున్నాయి.

## డివిజన్ అధ్యక్షుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

*హసన్ పర్తి, మార్చి 15, ప్రభాతవార్త.*

కాంగ్రెస్ పార్టీ 55 వ డివిజన్ అధ్యక్షుడుసంఘాల ప్రేమ్ కుమార్ ను శనివారం వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు ప్రమర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన ప్రేమ్ కుమార్ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రేమ్ కుమార్ ఇంటికి పెళ్లి పరామర్శించి, మనోధైర్యాన్ని ఇచ్చారు. అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బురా సారంగపాణి గౌడ్ రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్నాయన సారంగపాణి ఇంటికి వెళ్లి పరామర్శించి నారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిరువురు త్వరగా కోలుకొని ఆరోగ్యాన్ని పొందాలని ఆకాంక్షి ంచినట్లు తెలిపాడు. పరామర్శించిన వారిలో కిసాన్ సెల్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుమహేందర్ రెడ్డి, 55 వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు యాదవ్. ఉదయ రెడ్డి. మార్కరాజు (డైని) అల్లం సన్నీ . మదన్ గౌడ్. శౌర్యం చరణ్. పెండ్యాల వీనస్ రాజ్. తదితరులు ఉన్నారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన దాస్యం

*హసన్ పర్తి, మార్చి 15, ప్రభాతవార్త.*

ఇటీవల మృతి చెందిన హసన్ పర్తి మాజీ వార్డు మెంబర్ బల్సుకురి వనక్క( పండ్ల వనక్క) కుటుంబ సభ్యులను శనివారం, పశ్చిమ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వనక్క చిత్రపటానికి నివాళులర్పించి వారి కుమారులైన శ్రీనివాస్, శ్రీధర్ లను ఓదార్చారు. వనక్క కుటుంబానికి, వినయ్ భాస్కర్ కు ప్రత్యేకమైన సంబంధం ఉందని వినయ్ భాస్కర్ పేర్కొన్నాడు. వారి కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని వారి కుమారులకు భరోసా ఇచ్చాడు. అదేవిధంగా బి ఆర్ ఎస్ కార్యకర్తలకు ఆపద సమయంలో అండగా ఉంటుందని, ప్రతి కార్యకర్తను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తుందని పేర్కొన్నాడు. వినయ్ భాస్కర్ తో పాటు స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు దీకొండ బిక్షపతి, పులి రజనీకాంత్ ఉన్నారు.



## దాతల కుటుంబాన్ని సన్మానించిన ఈవో

*హసన్పర్తి, మార్చి 15, ప్రభాతవార్త*

హసన్ పర్తి మండల కేంద్రంలోని శ్రీ ఎర్రగడ్డ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలకు లక్షలాదిగా తరలివస్తున్న భక్తుల సౌకర్యార్థం, ఆలయ ప్రాంగణంలో ఓ భక్తుడు తన ఉదారత భావంతో వాష్ రూమ్స్ నిర్మించి ఇచ్చాడు. భక్తులకు ఎంతో ఉపయోగపడుతున్న వాష్ రూమ్స్ నిర్మాణ దాత కుటుంబమైన నేదునూరి కోటేశ్వర్ దంపతులను శనివారం ఆలయ కార్యనిర్వాహక అధికారి శాలువా కప్పి ఘనంగా సన్మానించాడు. ఈ సందర్భంగా కార్యనిర్వహణ అధికారి వెంకట్రావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భక్తులు తోడ్పడాలని కోరాడు.






## ఏఐ విద్యాబోధన ప్రారంభించిన డిఇఓ

*గూడూరు మార్చి 15 ప్రభాతవార్త*

మండలంలోని మచ్చర్ల ఉన్నత పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ ) ఆధారంగా అందించే విద్యను జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. పాఠశాల స్థాయి నుండే సాంకేతిక విద్యలో విద్యార్థులను పురోగతిలోకి తీసుకువెళ్లడానికి ఏఐ విద్యా విధానాన్ని అమలు చేసేందుకు ఎంపిక చేసిన పాఠశాలలో మచ్చర్ల పాఠశాల కూడా ఒకటి. కాగా కంప్యూటర్ల ద్వారా విద్యార్థులకు ఈ విద్యను శనివారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ ఆజాద్ చంద్రశేఖర్, పీసీ పూర్ణచందర్, ఎంఈఓ రవికుమార్, కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్, పి ఎస్ హెచ్ ఎం ప్రభాకర్, ఏఐఆర్పి వెంకటేశ్వర్లు, సి ఆర్ పి జితేందర్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ బహుకరణ

*కేసముద్రం, మార్చి 15, ప్రభాతవార్త*

విలేజ్ కేసముద్రం ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు స్థానిక డబ్ల్యుటిఎల్ఎం సంస్థ ఆధ్వర్యంలో శనివారం పరీక్ష




ప్యాడ్లు, పెన్నులను బహుకరించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు పిల్లి కుమారస్వామి, పిల్లి సరిత మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామ్ కొరకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు లోను కాకుండా ప్రశాంతమైన మనస్సుతో ధైర్యంగా పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సిహెచ్ వెంకట్రామనరసయ్య ట్రస్ట్ సభ్యులు చేతి సంతోష్, దాసరి ప్రశాంత్, ఉపాధ్యాయులు బి. లింగమూర్తి, టి. నాగమణి, జి. రోజా రాణి, ఈ శ్రీనివాస్, కె రమేష్, జె శిరీష, ఎస్ సుధాకర్, యు సుజాత పాల్గొన్నారు.

## లేబర్ శాఖలో ఖాళీలు భర్తీ చేయాలి

*కేసముద్రం మార్చి 15 ప్రభాతవార్త*

కేసముద్రం అంబేద్కర్ సెంటర్లో ఏఐసీటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు వేముల వీరేష్, కంచ వెంకన్నల ఆధ్వర్యంలో శనివారం ప్ల కార్డ్స్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్ డిపార్ట్మెంట్ లో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్స్,డాటా ఎంట్రీ ఆపరేటర్స్,ఏ ఎల్ ఓ,ఏ సి ఎల్,డీసీఎల్, జే సి ఎల్,పోస్టులను భర్తీ చేయాలని, అదేవిధంగా భవన, ఇతర నిర్మాణ కార్మికులు క్లైముల కొరకు ఆన్లైన్ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్న వాటిని వెంటనే క్లియర్ చేయాలని, అట్టి డబ్బులను కార్మికుల బ్యాంకు ఖాతాలలో జమ చేయాలని అన్నారు. నిర్మాణ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పనిముట్లు ఇవ్వాలని వీటితోపాటు రూ.10 లక్షల వరకు రుణ సౌకర్యం కల్పించాలని కోరారు. వీటిని అమలు చేయకుంటే దశలవారీగా పోరాటాలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొల్లోజు రామ్మోహనచారి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దారావత్ రమేష్, మాచర్ల వెంకన్న, పాము రవి, యాకన్న పాల్గొన్నారు.



చేనేత కార్మికుల బతుకులు మారేది ఎన్నడో..?

నమ్మినోడే నట్టేట ముంచాడు..

పాత కమిటీ తీరే కొత్త కమిటీ...

శిథిలావస్థలో మిషన్లు,షెడ్డు..

2009 లో ప్రారంభ మైన కాకతీయ టెక్షైల్ అండ్ వీ వర్స్ వెల్ఫేర్....

కోట్లు చేతులు మారిన తీరు...

సీఎం దృష్టి సారించాలని వినతి...



# టెక్స్ టైల్ పార్కు మూన్నాళ్ళ ముచ్చటే..?

హన్మకొండ బ్యూరో. ప్రభాత వార్త :

**ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన చేనేత కార్మికుల బతుకులు మారడం లేదనేది నిజం. కాలి కడుపుతో వస్త్రం నేయడమే తెలుసు. ఇతరుల కడుపు కొట్టే తెలివి లేనో డు అని మోసపోయిన తీరు అర్థం అవుతుంది . వరంగల్ జిల్లా చేనేత కార్మికుల బతుకులు హృదయ విదాకరం. నమ్మినోడే నట్టేట ముంచాడు. ఎన్నో ఆశలతో 2009 లో కాకతీయ టెక్షైల్ పార్క్ అండ్ వీవర్స్ వెల్ఫేర్ ప్రారంభించారు.364 మంది చేనేత కార్మికులు అందులో సభ్యులు.అందులో 164 మంది కార్మికులకు బ్యాంకు రుణాలు అందాయి.కానీ పార్కు ప్రారంభో త్సవం కాకుండానే మూతపడిన దుస్థితి. వేలాది రూపాయల ప్రజాధనం అవినీతి మయం.**



హన్మకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ రాంపూర్ శివారులో శివారులోని ఇండస్ట్రియల్ ఏరియాలో 2009 సంవత్సరంలో కాకతీయ టెక్షైల్స్ అండ్ వీవర్స్ వెల్ఫేర్ మరియు పరపతి పరస్పర సహాయక సహకార సంఘం లిమిటెడ్ పవర్లూమ్ పరిశ్రమగా నెలకొల్పడం జరిగింది. ఇందులో 364 మంది సభ్యులుగా చేరిన వలస కార్మికులకు ఒక్కొక్కరికి 450 చదరపు మీటర్ల ప్లాట్ల చొప్పున 60 ఎకరాల ప్రభుత్వ భూమిని కొనుగోలు చేశారు. కాగా 364 మంది సభ్యుల్లో కేవలం 164 మందికి మాత్రమే బ్యాంకులు లోన్లును మంజూరీ చేసింది. పార్క్ చైర్మెన్, డైరెక్టర్లు పార్కులో ఉన్న లబ్ధిదారులకు ఒక్కొక్కరి వద్ద రూ 250 లక్షల నుంచి రూ 3లక్షల వరకు వసూలు చేశారు. వసూళ్ళు అయిన మొత్తం రూ 9, 46,40,000లు. ఇందులో ప్రభుత్వానికి సొసైటీ తరుపున మార్జిన్ మని క్రింద రూ 3, 60 కోట్లు కట్టగా మిగిలినవి రూ 5,86,40,000లు ఇందులో పార్క్ డెవలప్ కోసం ఎం ఎస్ ఎం ఈ కి రూ 3,50 కోట్లు మార్జిన్ మని క్రింద కట్టారు. కాగ వేతనాల రూపేనా రూ 53,80,000 లు పాలక వర్గం తీసుకుంది. మిగతా మిగిలిన రూ 1,82,60,000 సొసైటికీ మిగిలిపోయాయి. మిగిలిన డబ్బుల విషయంలో గత కోశాధికారిని అడిగితే తన దగ్గర లేవని సోసిటీలోని ముగ్గురు వ్యక్తుల దగ్గర ఉన్నాయని వారి పేర్లను తెలుపకుండా తెలిపినట్లు సభ్యులు ఆరోపిస్తున్నారు.

## ..మిషన్ల కొనుగోలు...

మిషన్ల కొనుగోలుకు పాలకవర్గం మిషన్ల కంపెనీ నుంచి రూ 86, 94,240 రూపాయల కొటేషన్ను వేసుకొని అందులో రూ 41, 75లక్షల విలువగల మిషన్లను లబ్ధిదారులకు అంటగట్టారు. మిగతా రూ 45, 74, 240 లక్షలు నిల్వ ఉండగా అందులో మార్జిన్ మనీ కింద రూ 19,63, 240 లక్షలు కట్టారు. ఇవి పోను మిగిలిన డబ్బులు రూ 26 11,లక్షలు కాగా జీఎస్టీ రూ 13, 26, 240 లక్షలు పోగా పాలకవర్గం రూ 12, 84, 760 లక్షలు ఇవ్వాల్సి ఉంది. అయితే వీటికి పొంతన లేని లెక్కలు చెపుతూ దాటవేస్తున్నారు. షెడ్డు నిర్మాణం డైరెక్టర్లు,చైర్మన్ లబ్ధిదారులకు తెలియకుండానే బిల్డరును మాట్లాడుకొన్నారు.బిల్డర్ వద్ద కమీషన్లకు కక్కుర్తి పడి రూ 40 లక్షలకు మాట్లాడుకున్నారు. అయితే బిల్డర్లకు దశల వారిగా డబ్బులను డ్రా చేయాల్సిన బ్యాంకు నిబంధనలకు విరుద్ధంగా భ్యాంకు మేనేజర్ పాలక వర్గంతో మిలాఖత్ అయి షెడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయకుండానే డబ్బులను అప్పనంగా బిల్డర్ల ఖాతాలో వేసి చేతులు దులుపుకొన్నారు. పైగా నాణ్యత లేని షెడ్ల నిర్మాణం చేయడంతో కట్టిన కొద్దీ రోజులకే షెడ్లు వర్షానికి ఊరిసి షెడ్లో ఉన్న విలువైన సామాన్లు తడిసి పనికిరాకుండా పోయి నష్టపోయామని భాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





మూడేన్లుగా మూత పార్క్

మూడేళ్ళుగా మూత పడి షెడ్లు, మిషన్లు శిథిలావస్థకు చేరాయి. దీనికి కారణం కొందరు పాత కమిటీ చైర్మన్ డైరెక్టర్లు, బిల్డర్లు, బ్యాంకు అధికారులు కారకులయ్యారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.

కొత్తకమిటి ఎన్నిక చైర్మన్ ,కొంత మంది డైరెక్టర్లు సభ్యులను మోసం చేశారనే ఉద్దేశ్యంతో పాత కమిటీని రద్దు చేసి సభ్యులు కొత్త కమిటీని ఎన్నుకున్నారు. కొత్త కమిటీ నెలలు గడుస్తున్నా సభ్యులకు ఎలాంటి మేలు జరగలేదని సభ్యులు ఆరోపిస్తున్నారు. బిల్డర్ పనులు పూర్తి చేయకుండానే సభ్యుల ఖాతాలలో ఉన్న డబ్బులను బ్యాంకు అధికారులు బిల్డర్ ఖాతాలోకి వేశారని చెబుతున్నారు.అదేకాకుండా బ్యాంక్ మేనేజర్ ఒకరి ఖాతా నుంచి మరొకరి ఖాతాలో కి ట్రాన్స్ఫర్ చేసి చేతులు దులుపుకొన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి పార్క్ మూతపడిపోయి షెడ్లు పిచ్చిమొక్కలతో నిండి పోయింది. కొత్త కమిటి ఎన్నిక 2652024న జరిగింది. దాదాపు పది నెలలు గడుస్తున్నా పార్క్ సభ్యులకు ఎలాంటి న్యాయం జరగక పోగ అభివృద్ధి కుంటుపడుతూ వస్తుంది. పైగా భ్యాంకు నుంచి అప్పుల .మెసేజ్ లు మాత్రం నిరంతరం వస్తూనే ఉన్నాయని బాధిత సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పార్క్ లో నిల్వ ఉన్న రూ ,1,82,60 కోట్లు గత కోశాధి కారి దగ్గర ఉన్నట్లు సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆ డబ్బులు ఉన్నాయా స్వాహా చేశారా అనే సందిగ్ధ సభ్యుల్లో వెళ్లడవుతుంది.ఈ విషయంలో గత ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు,అధికారులు ఏ మాత్రం పట్టించు కోలేదని తెలుపుతూ వాపోతున్నారు.కనీసం ఈ నూతన ప్రజా ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు. నూతనంగా జిల్లాకు వచ్చిన ఉన్నతాధికారులు పార్కులో జరిగిన అవినీతిపై సీ బీ ఐ విచారణ జరిపించి వలస కార్మికులను వారి కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నేటి సీఎం పర్యటన చేనేత కార్మికుల బతుకుల పై దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.





